వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 09, జూన్ 2025 16 పేజీలు




## గ్రామాల్లో ఇందిరమ్మ రగడ

జాబితాల్లో పేర్లు తొలగించారని ఆరోపణ

నాయకులు డబ్బులు అడిగారని విమర్శ

స్థానిక నాయకులపై తీవ్ర వ్యతిరేకత

దిద్దుబాటు చర్యల్లోకి మంత్రి సీతక్క?

9వ పేజీలో...

మృగశిర కార్తె ప్రవేశించింది. తొలకరి పలకరించనుంది. మృగశిర కార్తె ప్రవేశంతో ఆదివారం సాయంత్రం వాతావరణం చల్లబడింది. అక్కడక్కడ తేలికపాటి జల్లులు పడ్డాయి. ఇక వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభించనున్నారు. ఇప్పటికే ఒకసారి దుక్కులు దున్నిన రైతులు రెండవసారి దుక్కులు దున్నేందుకు సన్నద్ధమవుతున్నారు. రుతుపవనాలు కూడా ప్రవేశించనున్నాయి. వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభించనున్న నేపథ్యంలో రైతులు విత్తనాల వేటలో పడ్డారు. వరి తోపాటు మెట్ట పంటలైనా పత్తి, కంది, పెసర, వేరుశన, మొక్కజొన్న తదితర పంటల విత్తనాల కొనుగోలు పై దృష్టి సారించారు. ఈ క్రమంలో నకిలీ విత్తనాలు మార్కెట్ లోకి రాకుండా టాస్క్ ఫోర్స్ బృందాలు తనిఖీలు ముమ్మరం చేశాయి. నకిలీ విత్తనాల నియంత్రణకై నిఘా పెంచాయి. రాష్ట్రాల సరిహద్దుల్లో కూడా తనిఖీలు ముమ్మరం చేశాయి. అన్నదాత నకిలీ విత్తనాల బారిన పడకుండా పోలీస్ శాఖ తోపాటు టాస్క్ ఫోర్స్ బృందాలు జాగ్రత్తలు తీసుకుంటున్నాయి.

మహబూబాబాద్ బ్యూరో, ప్రభాతవార్త





2 లో..

# నకిలీ విత్తనాలపై.. ఉక్కుపాదం

రైతులు అప్రమత్తంగా ఉండాలంటున్న అధికారులు

తనిఖీలు వేగవంతం చేయనున్న టాస్క్ ఫోర్స్ బృందాలు


సరిహద్దుల్లో విస్తృత తనిఖీలు నిషేధిత విత్తనాలను పసిగట్టాలి

నకిలీ విత్తనాలు అమ్మితే పిడి యాక్ట్

రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

నకిలీ విత్త నాలు సరఫరా చేయడంతో పాటు అమ్మే వారిపై పిడి యాక్ట్ అమలు చేసేందుకు పోలీస్ శాఖ నిర్ణయించింది. ప్రతి సంవత్సరం రైతులు ఎక్కడో ఒకచోట నకిలీ విత్తనాల బారిన పడుతున్నారు. అన్ని తెలిసినప్పటికీ బోల్తా పడాల్సిన పరిస్థితి నెలకొంటుంది. జిల్లా వ్యాప్తంగా టాస్క్ ఫోర్స్ తనిఖీలు ప్రారంభమయ్యాయి. ఇక మరింత ముమ్మరం చేయనున్నారు. విత్తనాలు, ఎరువులు అమ్మే దుకాణాలను టాస్క్ ఫోర్సు బృందం సందర్శించి తనిఖీలు చేయనున్నారు. ఉమ్మడి జిల్లాలో వానాకాలం పంటల సాగుకు సంబంధించి వ్యవసాయ శాఖ అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఏ ఏ పంటలు ఎన్ని ఎకరాలలో సాగు చేయాలో

# గిరి గిరి.. దందా..!



అగేదుందా...?

వందకు 10 రూపాయల మిత్తి..

సామాన్య మానవుని మెడపై అధిక వడ్డీ కత్తి...

పోలీస్ అధికారులు విస్తృతంగా చేపట్టాలి గస్తీ...

అక్రమంగా వడ్డీ వ్యాపారం చేస్తున్న వారికి చేయాలి శాస్తి...

2 లో..

గోవిందరావుపేట, ప్రభాతవార్త

గడిచిన ఐపీఎల్ మ్యాచ్ల పుణ్యమా అంటూ చల్వాయి, గోవిందరా వుపేట, పసర మేజర్ గ్రామాలలో గిరిగిరి దందా గోవిందరావుపేట మండలంలో కొత్త పుంతలు తొక్కింది.ప్రతిరోజు బెట్టింగ్ వేసే వారికి ఈరోజు 5000 ఇస్తాం. నేడు ఉదయానికి 6000 రూపాయలు ఇవ్వాలని,తమ దందాలను గిరి గిరి దందా దారులు ప్రత్యక్షంగానే కొనసాగించారు. అయితే హైదరాబాద్ మ్యాచ్ ఉన్న రోజు, ఒకే రోజు రెండు మ్యాచ్లు ఉన్న గిరిగిరి దందా దారులకు పండుగే జరిగింది.ఒక్కొక్క రోజు గిరిగిరి దారులకు20 వేల నుంచి 30 వేల



16వ పేజీలో...

## మేడిగడ్డలో గల్లంతైన ఆరుగురు బాలుర

# మృతదేహాలు లభ్యం

-6గంటల సుదీర్ఘ గాలింపు చర్యలతోనే మృతదేహాల వెలికితీత

-సహాయక చర్యలను పరిశీలించిన సబ్ కలెక్టర్, డిఎస్పీ, పోలీసు అధికారులు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజ్‌లో శనివారం ఆరుగురు బాలురు గల్లంతైన విషయం విధితమే. కాగా రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ఎస్‌డిఆర్‌ఎఫ్ తెలంగాణ 5వ బెటాలియన్ చల్వాయి, ఎన్‌డిఆర్‌ఎఫ్, సింగరేణి రిస్క్యూ వారి నేతృత్వంలో 36మందితో ఆదివారం ఉదయం నుండే గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మొదటి బాడీ ఉదయం 7గంటలకు లభ్యం అయినట్లు అదేవిధంగా

## నకిలీ విత్తనాల దందాపై ఉక్కుపాదం

**(మొదటి పేజీ తరువాయి..)**

అంచనాలను రూపొందించారు. అన్ని గ్రామాలలో తనిఖీలు చేసేలా టాస్క్ ఫోర్స్ బృందాలు ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతున్నాయి. గ్రామాల, మున్సిపాలిటీల పరిధిలో విత్తనాలు, ఎరువులు అమ్మే దుకాణాల వివరాలను సేకరించిన టాస్క్ ఫోర్స్ బృందం వరుస తనిఖీలు చేసి నకిలీ విత్తనాల నియంత్రణకు చర్యలు చేపట్టింది. కొందరు అక్రమార్కులు మాయ మాటలతో రైతులకు నకిలీ విత్తనాలను అంటగట్టి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో నిఘా పెట్టిన జిల్లా పోలీసులు జిల్లా వ్యాప్తంగా నకిలీ విత్తనాలపై ఉక్కు పాదం మోపేందుకు పోలీస్ యంత్రాంగం సిద్ధమైంది. జిల్లా పరిధిలోనే కాకుండా రాష్ట్రాల సరిహద్దు అయిన ఆంధ్రప్రదేశ్, మహబూబాబాద్, ఖమ్మం, జనగామ జిల్లాల నుండి నిషేధిత విత్తనాలు సరఫరా చేస్తున్నట్లు సమాచారము తెలుసుకుంటున్న పోలీసు యంత్రాంగము తనిఖీలు రాష్ట్రాల, జిల్లాల సరిహద్దుల్లో వేగవంతం చేసింది. నకిలీ విత్తనాలను ఏజెంట్ల ద్వారా అమ్మకాలు జరిపిస్తున్నట్లు తెలుస్తుండడంతో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు చేపట్టారు. అంతేకాకుండా రైతులు ఆంధ్రప్రదేశ్లోని గుంటూరు, నందిగామ, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లి కొనుగోలు చేసుకుంటున్న విత్తనాలలో నకిలీ విత్తనాలు ఉంటున్నట్లు గుర్తించిన టాస్క్ ఫోర్స్ కమిటీలు తనిఖీలు ముమ్మరం చేశాయి. గ్రామీణ ప్రాంతాల్లో లైసెన్సులు లేకుండా విత్తనాలను అందజేసే ఎరువుల షాపుల్లో నకిలీ విత్తనాలు అమ్ముతున్నారని అనుమానం వచ్చిన పోలీసులు, టాస్క్ ఫోర్స్ బృందాలు తనిఖీలు చేస్తున్నారు. గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి నకిలీ విత్తనాల బారిన పడకుండా చైతన్య పరుస్తున్నారు. రైతులు పత్తి విత్తనాలను నాటేందుకు సిద్ధమవుతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల పత్తి విత్తనాలను విత్తుతున్నారు. ఈ నెలాఖరి వరకు విత్తనాలను భూముల్లో చల్లుతారు. ఈ క్రమంలో విత్తనాల కొనుగోలు అధికమైంది. దీంతో రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా పోలీస్ రెవెన్యూ వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో విత్తన దుకాణాల్లో తనిఖీలు చేస్తున్నారు. విత్తనాలు కొనుగోలు చేసుకునేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను అధికారులు రైతులకు వివరిస్తున్నారు. లైసెన్సుడు డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని ప్యాకింగ్ ను సరి చూసుకోవాలని పేర్కొంటున్నారు. విత్తనాలను కొనుగోలు చేసుకోగానే రసీదులు పొందాలని విత్తనాలకు సంబంధించిన ఖాళీ ప్యాకెట్లను పంట దిగుబడి చేతికొచ్చే వరకు భద్రపరుచుకోవాలని సూచిస్తున్నారు. ఎక్కడపడితే అక్కడ విత్తనాలను అమ్ముతున్నట్లు తెలిస్తే వెంటనే విజిలెన్స్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసుకోగానే దుకాణదారులు ఇచ్చే రసీదులో రైతు పేరు, విత్తన కంపెనీ పేరు, చిరునామా, లాట్ నెంబర్, ప్యాకెట్ల సంఖ్యను డీలర్లు తప్పనిసరిగా రసీదులో రాయాలి. అంతేకాకుండా ప్యాకెట్లపై లాట్ నెంబర్ ఏ రోజున ప్యాకింగ్ చేశారు, లేబుల్, విత్తన మొలక శాతము సరిగా ఉందో లేదో చూసుకోవాలి. నిషేధిత గడువు ముగిసిన రకాలను పసిగట్టాలని ధర తక్కువని లూజుగా విక్రయిస్తే పత్తి, మిరప విత్తనాలను కొని మోసపోవద్దని అధికారులు అంటున్నారు. ఏజెంట్లు, వ్యాపారులు చెప్పే మాయమాటలను నమ్మకుండా రైతులు వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు తప్పనిసరిగా పాటించాలి. ఇది ఇలా ఉండగా నకిలీ విత్తనాలు తయారు చేసి అమ్మితే పిడి యాక్ట్ నమోదు చేస్తామని ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పోలీస్ శాఖ అధికారులు హెచ్చరించారు. నకిలీ విత్తనాలకు సంబంధించి సమాచారం ఉంటే వెంటనే పోలీస్ శాఖకు తెలియజేయాలని కోరారు. ఈ క్రమంలోనే పోలీస్ శాఖ అధికారులు కూడా ఎక్కడికక్కడ నిఘా పెంచారు. నకిలీ విత్తనాల అమ్మకదారులపై ఉక్కు పాదం మోపనున్నారు.

## గిరిగిరి దందా...

**(మొదటి పేజీ తరువాయి..)**

వరకు లాభం వచ్చాయని విశ్వసనీయ సమాచారం. ఇదే క్రమంలోలువురు యువతను కూడా స్థానికంగా ఉన్న గిరిగిరి దారులు ఆన్లైన్ బెట్టింగ్ ఆటలకు ప్రోత్సహిస్తున్నట్లు పుకార్లు వినబడుతున్నాయి.బెట్టింగ్ యాప్ లపై యువత వ్యసనాల బారిన పడకుండా అధికారులు చర్యలు తీసుకోపోవడంతో,బెట్టింగ్ యాప్ లకు యువత బానిసలు అవుతున్నారని ప్రజలలో చర్చ జరుగుతోంది. ఈ మధ్యకాలంలో యువత బెట్టింగ్ యాపులపై ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు చూస్తూనే ఉన్నాం.బెట్టింగ్ యాప్ లపై అధికారులు కఠిన చర్యలు తీసుకొని,యువత పెడదారిన పడకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉంది.కాయ్ రాజా కాయ్..ఎంత బెట్టింగ్ వేస్తే అంతే కు డబల్...మార్చి 22వ తేదీ నుంచి ఐపిఎల్ మ్యాచ్ ప్రారంభం అయ్యాయి.ఈనెల జూన్ మూడో తేదీ వరకు 75 రోజులు, 70 మ్యాచ్ లు ఆడారు. ఈనెల మూడవ తేదీన క్రికెట్ ఫైనల్ మ్యాచ్ ఉండడంతో,మండల వ్యాప్తంగా భారీగా బెట్టింగులు నడిచాయి.ఎండాకాలం ఏప్రిల్ 24వ తేదీ నుంచి వేసవి సెలవులు ఉండటంతో, ప్రభుత్వ ఉద్యోగులు సైతం ఆన్లైన్లో కొత్త కొత్త యాప్లతో బెట్టింగులు కాశారు. యాపులలో 100 రూపాయల నుంచి వేలలో బెట్టింగ్లు వేశారు. వంద రూపాయలు బెట్టింగ్ పెడితే, 100 కాక 180 రూపాయలు వస్తున్నాయని, ప్రభుత్వ ఉద్యోగులు బెట్టింగ్లలో పాల్గొన్నారనే సమాచారం. యాప్లలో బెట్టింగే కాకుండా, మండలంలో ఉన్న గ్రామాలలో వారితో కూడా బెట్టింగులకు చేతులు కలిపారు. ప్రభుత్వ ఉద్యోగస్తులు ఐపీఎల్ మ్యాచ్లు అయిపోయిన తర్వాత, పసరలోని ఓ టీ స్టాల్ లో ఈసారి ఐపీఎల్ మ్యాచ్లలో 50 వేల నుంచి లక్ష రూపాయల వరకు వచ్చాయని, సంపాదించుకున్నామని చర్చించుకున్నారు. ప్రతిరోజు పసర, మేడారం వెళ్లే రోడ్లో,పసర చౌరస్తాలో, గోవిందరావుపేట, దుంపెల్లి గూడెం, రాంనగర్,చల్వాయి నుంచి భూపాల్ పూర్ క్రాస్ రోడ్ లో చరవాణి ద్వారా ప్ర ఒక వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసుకుని దాని ద్వారా ప్రతిరోజుకొత్త కొత్త యాపులతో, (డ్రఫ్టా, రెడ్డి బుక్, బిట్వీవే, మై సర్కిల్, ఫాంటసీ, డ్రీం( 11) యాపులలో ఎవరికి తెలియకుండా, అనుమానం రాకుండా, చరవాణి లో కోడ్లు పెట్టుకొని ఐపీఎల్ మ్యాచ్ బెట్టింగ్లు కొనసాగించారని వినికిడి. మండలంలో గత సంవత్సరం బెట్టింగులకు పాల్పడి, డబ్బులు ఇవక పోవడంతో,ఈ సంవత్సరం మార్చి నెలలో ఐపీఎల్ మ్యాచ్లు మొదలైన వారంలో గోవిందరావుపేట గ్రామంలో గత పోయిన సంవత్సరం ఐపీఎల్ బెట్టింగ్ లో డబ్బులు ఇవ్వలేదని గొడవలు కూడా జరిగిన సందర్భాలు ఉన్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ బెట్టింగ్ లలో పాల్గొనే అధిక శాతం మందికి ఆర్థిక వనరు చేకూర్చేది గిరిగిరిదారులే కావటం కోసం మెరుపు.పోలీస్ యంత్రాంగం నిఘా పెంచితే...గిరి గిరి దారుల ఆటకట్టు...క్రికెట్ బెట్టింగ్ దారులకు గిరిగిరి దందాదారులు డబ్బులు ఆశ చూపి వారిని లోబీలోకి లాగుతున్నటులపై పోలీసు యంత్రాంగం నిఘా పెంచితే ఈ దందాకి అడ్డుకట్ట పడుతుందని ప్రజలు అంటున్నారు. గోవిందరావుపేట, చల్వాయి,పసర, మేజర్ గ్రామపంచాయతీలు అవ్వడంతో, గిరి గిరి దంద దారులు వారి టార్గెట్ ప్రతి నెలలో లక్షల రూపాయల వడ్డీ వ్యాపారం కొనసాగిస్తున్నారు. పసర 163 వజాతీయ రహదారి, పసర చౌరస్తా, మేడారం వెళ్లే రోడ్డు, మెద్దులగూడెం వెళ్లే రోడ్లలో కనీసం సుమారుగా, 500 నుంచి 700 షాపులు ఉంటాయి. వ్యాపారస్తులను మచ్చిక చేసుకుని సులభ వాయిదా పద్ధతిలో చెల్లించవచ్చు అంటూ, ఆశ చూపుతూ పసర లో ఫుట్ పాత్ మీద వ్యాపారం చేసే, చిరు వ్యాపారస్తులకు, షాప్ యజమానులకు డబ్బు ఆశ చూపి,అధిక వడ్డీలకి అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. దీనిని వృత్తిగా చేసుకొని అప్పులు ఇస్తూ, యాథాచగా తమ దందాలను నిర్వహిస్తున్నారు.గిరిగిరి దారులపై స్థానిక పోలీసు యంత్రాంగం నిఘా ఉంచి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# వివేక్,అడ్లూరి నియామకంపై హర్షం

ఓదెల ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ,ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లను ప్రజా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నియమించిన సందర్భంగా పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో స్వీట్లు పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేసిన పెద్దపెల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి మూడు మంత్రి పదవులు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ కి అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్‌రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు

పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ల నాయ కత్వంలో ఓదెల మల్లన్న ఆశీస్సులతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని కోరుకున్నారు ఉద్యమ నేత చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రులుగా

ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి సీట్ల పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్లం సతీష్ , హరీష్ , శ్రీధర్ , సురేష్ , లక్ష్మయ్యా , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు...

## తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

▸ పెద్దపల్లి మండల విద్యాధికారి సురేందర్ కుమార్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పెద్దపల్లి మండల విద్యాధికారి సురేందర్ కుమార్ అన్నారు. పెద్దపల్లి మండలం చందపల్లి గ్రామంలో బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఉపాధ్యాయులతో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ విద్యార్థులందరిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు కోరారు. అనంతరం స్టిచింగ్ ఏజెన్సీ నుండి వచ్చిన యూనిఫారంలను పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు.పెద్దపెల్లి అర్బన్ ప్రాంతంలో ఉన్న అన్ని పాఠశాలలకు ఏకరూప దుస్తుల పంపిణీ జరుగుతుందని, అదేవిధంగా పాఠశాల ప్రారంభ రోజున జాతీయ ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ, నోట్ బుక్స్, ఏకరూప దుస్తులు పంపిణీ పాఠశాల ప్రారంభం రోజే అందించడం జరుగుతుందని ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ విద్యార్థిని, విద్యార్థులతోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్, సురేష్ పాల్గొన్నారు.

## ఓదెల మల్లన్న సన్నిధిలో భక్తుల సందడి

ఓదెల ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది జాతర దినం ఆదివారం కావడంతో పలు రాష్ట్రాల నుండే కాక వివిధ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు ఆలయం పరిసర ప్రాంతాలలో ఎక్కడ చూసినా అధికంగా భక్తుల సందడి నెలకొంది స్వామివారిని దర్శించుకోవటానికి క్యూ లైన్ లలో భక్తులు బారులు తీరినారు ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, అర్చనలు పట్నాలు బోనాలు పుట్టు వెంట్రుకలు కోడెను కట్టుట తోపాటు ఇతర మొక్కులను చెల్లించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఓదెల శ్రీ మల్లికార్జున స్వామిని కోరుకోగానే కొంగు బంగారం చేసే దేవుడు ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి అని భక్తుల నమ్మకం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ ఈవో బి సదయ్య,ఆలయ జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి తగు ఏర్పాట్లు చేశారు.

## తాడిచెట్టు పై నుండి పడి గీత కార్మికునికి గాయాలు

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన చింతలకోటి రమేష్ అనే గీత కార్మికుడు తాడి చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. రమేష్ రోజు వారీగా ఆదివారం సాయం త్రం కల్లు తీసేందుకు తాటిచెట్టు ఎక్కగా ప్రమాదవ శాత్తు తాడిచెట్టుపై నుండి పడ దంతో తీవ్ర గాయాలు కాగా గమనించిన స్థానికులు ఆసుపత్రికి తరలించారు. కాగా ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

» పెద్దపల్లి మండల విద్యాధికారి సురేందర్ కుమార్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పెద్దపల్లి మండల విద్యాధికారి సురేందర్ కుమార్ అన్నారు. పెద్దపల్లి మండలం చందపల్లి గ్రామంలో బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఉపాధ్యాయులతో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ విద్యార్థులందరిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు కోరారు. అనంతరం స్టిచింగ్ ఏజెన్సీ నుండి వచ్చిన యూనిఫారంలను పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందించే కార్య క్రమాన్ని ప్రారంభించారు. పెద్దపెల్లి అర్బన్ ప్రాంతంలో ఉన్న అన్ని పాఠశాలలకు ఏకరూప దుస్తుల పంపిణీ జరుగుతుందని, అదేవిధంగా పాఠశాల ప్రారంభ రోజున జాతీయ ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ, నోట్ బుక్స్, ఏకరూప దుస్తులు పంపిణీ పాఠశాల ప్రారంభం రోజే అందించడం జరుగుతుందని ఎంఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ విద్యార్థిని, విద్యార్థులతోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్, సురేష్ పాల్గొన్నారు.

## ఓదెల మల్లన్న సన్నిధిలో భక్తుల సందడి

ఓదెల ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది జాతర దినం ఆదివారం కావడంతో పలు రాష్ట్రాల నుండే కాక వివిధ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు ఆలయం పరిసర ప్రాంతాలలో ఎక్కడ చూసినా అధికంగా భక్తుల సందడి నెలకొంది స్వామివారిని దర్శించుకోవటానికి క్యూ లైన్ లలో భక్తులు బారులు తీరినారు ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, అర్చనలు పట్నాలు బోనాలు పుట్టు వెంట్రుకలు కోడెను కట్టుట తోపాటు ఇతర మొక్కులను చెల్లించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఓదెల శ్రీ మల్లికార్జున స్వామిని కోరుకోగానే కొంగు బంగారం చేసే దేవుడు ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆని భక్తుల నమ్మకం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ ఈవో బి సదయ్య, ఆలయ జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి తగు ఏర్పాట్లు చేశారు.

## తాడిచెట్టు పై నుండి పడి గీత కార్మికునికి గాయాలు

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన చింతలకోటి రమేష్ అనే గీత కార్మికుడు తాడి చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. రమేష్ రోజు వారీగా ఆదివారం సాయంత్రం కల్లు తీసేందుకు తాటిచెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు తాడిచెట్టుపై నుండి పడడంతో తీవ్ర గాయాలు కాగా గమనించిన స్థానికులు ఆసుపత్రికి తరలించారు. కాగా ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి

-సంబరాల్లో కాంగ్రెస్ శ్రేణులు

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో ఆదివారం రోజున వివేక్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు పాఠకుల మహేష్ ఆధ్వర్యంలో వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బాణాసంచా పేల్చి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండి గౌస్ పాషా, పాఠకుల కృష్ణ, ఓల్లాజీ శ్రీనివాస్, పాఠకుల సతీష్, చింతమల్ల బాబు, రామస్వామి, చంద్రమోహన్, రాజేశం, లచ్చయ్య, నవీన్, అంజి, సునీల్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు యత్నించిన మహిళ మృతి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి మండలంలోని పెద్దబొంకూర్ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి రజిత (30) ఆత్మహత్యకు యత్నించగా, చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. బొడ్డుపల్లి రజిత రవి కుమార్‌లకు గత 8 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారు ఇరువురు వ్యవసాయ కూలీలుగా పనిచేస్తు జీవిస్తున్నారు. వారికి ఇద్దరు పిల్లలు సంతానం ఉన్నారు. ఈ నెల 6న కుటుంబ విషయంలో ఇరువురి మధ్య గొడవ జరిగింది. దీంతో ఆమె క్షణికవేశంలో ఈ నెల 7న ఉదయం తన ఇంటిలో గడ్డి మందు తాగగా, అది గమనించిన మృతురాలి భర్త ఇతరుల సహాయంతో మొదటగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుంచి వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించగా, మృతురాలు అక్కడే చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందింది. మృతురాలి తండ్రి కొత్తకొండ పోశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దపల్లి ఎస్ఐ జె. లక్ష్మణ్ రావు తెలిపారు.

## వివేక్, అడ్లూరి నియామకంపై హర్షం

ఓదెల ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లను ప్రజా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నియమించిన సందర్భంగా పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో స్వీట్లు పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేసిన పెద్దపెల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి మూడు మంత్రి పదవులు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ కి అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావుల నాయకత్వంలో ఓదెల మల్లన్న ఆశీస్సులతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని కోరుకున్నారు ఉద్యమ నేత చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి సీట్ల పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్లం సతీష్, హరీష్, శ్రీధర్, సురేష్, లక్మయ్యా, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు...

## నేరాలు-దారుణాలు

### కొండగట్టులో

## కలకలం రేపిన యువకుడి మర్డర్

పాతిపెట్టిన శవాన్ని వెలికి తీసిన పోలీసులు

మల్యాల, ప్రభాతవార్త:





మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన ఉప్పు రమణ రెడ్డి (30) అనే యువకుడు హత్యకు గురై, మృత దేహాన్ని పాతిపెట్టిన సంఘటన వెలుగులోకి రావడం కలకలం రేపింది, ఈ మేరకు మృతుడి సోదరుడు నిరంజన్ రెడ్డి పోలీసులకు సమాచారం అందించడంతో మర్డర్ పై ఆదివారం పోలీస్ లు రంగంలోకి దిగారు, మల్యాల సిఐ నీలం రవి ఆధ్వర్యంలో పోలీసులు కొండగట్టు దేవస్థానం మెట్ల దారి సమీపంలో కందకంలో పాతిపెట్టిన రమణారెడ్డి మృతదేహాన్ని వెలికి తీశారు, , తహసిల్దార్ సమక్షంలో విచారణ పోస్టుమార్టం నిర్వహించారు, ఈనెల 2న అర్ధరాత్రి ఓ వేడుకలో కొందరు వ్యక్తులతో రమణారెడ్డికి మధ్య ఘర్షణ జరిగిందని, ఈ దాడిలో రమణారెడ్డి తలపై బండరాయి తో బాది దారుణంగా హత మార్చినట్లు, శవాన్ని కొండగట్టు ప్రాంతంలోనే పాతిపెట్టినట్లు ప్రచారం జరిగింది, కాగా ఈ సంఘటనపై శనివారం రాత్రి పోలీసులు విచారణ ప్రారంభించి ఈ కేసులో అనుమానితులను కొందరిని అదుపులోకి తీసుకొని విచారించినట్లు తెలిసింది, పోలీసులు ఆదివారం ఉదయం తగిన ఆధారాలతో సంఘటన స్థలానికి వెళ్లి పాతిపెట్టిన శవాన్ని వెలికి తీశారు, ఈ సందర్భంగా సిఐ నీలం రవి మాట్లాడుతూ, హత్య ఘటనపై కేసు నమోదు చేసినట్లు పూర్తి విచారణ జరిపిన అనంతరం వివరాలు వెల్లడిస్తామని తెలిపారు, ఇదిలా ఉండగా హత్య కాబడిన రమణారెడ్డి పై రెండు తెలుగు రాష్ట్రాలలో 27 కు పైగా పలు దొంగతనాలు కేసులు నమోదు కాగా, అంతర్రాష్ట్ర దొంగగా కూడా షీట్ ఓపెన్ చేశారు, హత్యకు గల కారణాలపై పోలీసులు విచారణ చేపట్టారు.

## కేటీఆర్ సేన మండల అధ్యక్షులుగా మద్దెల శ్రీనివాస్ నియామకం

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని కొలనూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మద్దెల శ్రీనివాసును కేటీఆర్ సేన మండల అధ్యక్షులుగా నియమితులైనారు ఈ సందర్భంగా మద్దెల శ్రీనివాస్ మాట్లాడుతూ నా పై ఇంత నమ్మకంతో నాకు కేటీఆర్ సేన ఓదెల మండలం అధ్యక్షులుగా నియమించి నాకు ఈ అవకాశాన్ని కల్పించిన పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మ్యడ గోని శ్రీకాంత్ గౌడ్‌కు, అలాగే రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహర్ అన్న కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అధికార పార్టీ ఇచ్చినటువంటి హామీలపైన ఎప్పటికపుడు నిలధీస్తూనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసేదాకా నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ తీరును ప్రజల్లో ఎండగడ్తమన్నారు పెద్దపల్లి జిల్లాలోని కేటీఆర్ సేన ను గ్రామ గ్రామ నా బలంగా విస్తరింప చేస్తామని పార్టీ ఇచ్చే ప్రతి పిలుపును విజయవంతం చేస్తూ నిరంతరం ప్రజాసమస్యలపైన పోరాటం చేస్తూనే మరొక సారి కెసిఆర్ ను మూడవసారి ముఖ్యమంత్రి చేసుకునే దిశగా కేటీఆర్ సేన పనిచేస్తుందని అన్నారు.

**కాటారం వార్త**

## మంత్రి ఆదేశాల మేరకు మృత బాలురకు పోస్ట్‌మార్టం

-దగ్గరుండి పోస్ట్‌మార్టం నిర్వహింపజేసిన మంత్రి వ్యక్తిగత సహాయకులు

మహదేవపూర్, జూన్ 8, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజ్ వద్ద శనివారం ఆరుగురు బాలురు 13ఏండ్ల నుండి 19ఏండ్ల వరకు గల బాలురు గల్లంతైన సంఘటనలో ఆదివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఆరుగురు బాలురైన అంబట్‌పల్లికి చెందిన పట్టి వెంకటస్వామి ఇద్దరు కుమారులు మధుసూదన్(18), పట్టి శివ మనోజ్(15), తొగరి రాజు కుమారుడు రక్షిత్(13), కర్నాల సమ్మయ్య కుమారుడు కర్నాల సాగర్(16), కొర్లకుంట గ్రామానికి చెందిన పండు(18), రాహుల్(19)ల మృతదేహాలను వెలికి తీసి పోస్ట్‌మార్టం నిమిత్తం మహదేవపూర్ సామాజిక ఆసుపత్రికి తరలించారు. కాగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మంత్రి వ్యక్తిగత సహాయకులు కొక్కు ప్రవీణ్ కుమార్ దగ్గరుండి ప్రభుత్వ ఆసుపత్రిలో వారి మృతదేహాలకు పోస్ట్‌మార్టం నిర్వహించినట్లు తెలిపారు. ఈమేరకు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని తెలియజేసినట్లు వారు తెలిపారు.



## ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

ఖానాపురం, జూన్ 8, ప్రభాతవార్త

ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఆదివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముగ్గుపోసే కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. మండలంలోని మనుబోతులగడ్డ, బండమీదిమామిడితండా, కొత్తూరు, రంగాపురం, మంగళవారిపేట గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు నీడ కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పర్యవేక్షణ లోపంతోనే మేడిగడ్డలో నీట మునిగారు..!

-మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ జెల్లె ప్రభాకర్

-మరణించిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్

-మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక దృష్టి సారించి ఆదుకోవాలి

-బాధిత కుటుంబాలకు జెల్లె ప్రభాకర్ పరామర్శ

కాటారం, జూన్ 8, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ ప్రవాహంలో మునిగి చనిపోయిన బాలుర కుటుంబాలకు మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ జెల్లె ప్రభాకర్ పరామర్శించారు. శనివారం మేడిగడ్డ ప్రాజెక్టు వద్దకు ఈత కోసం వెళ్లి ఏకంగా ఆరుగురు బాలురు మునిగిపోవడం జరిగిందన్నారు. అందులో ముఖ్యంగా ఒకే ఇంట్లో పట్టి వెంకటస్వామి ఇద్దరు కుమారులు మధుసూదన్, శివమనోజ్‌లు కాగా కర్నాల సాగర్, తొగరి దీపక్, స్తంభంపల్లి(పిపి)గ్రామానికి చెందిన పసుల రక్షిత్, పసుల రాహుల్, కొర్లకుంటకు చెందిన బొల్లెద్ద రాంచరణ్(పండు) మేడిగడ్డ ప్రవాహంలో నీటమునిగి చనిపోయారని తెలిపారు. ఈయొక్క విషాధ ఛాయ సంఘటనలకు ఏఒక్క రాజకీయ పార్టీల నాయకులు రాకపోవడం చాలా బాధాకరమన్నారు. కాగా ఈసంఘటనను మాల మహానాడు రాష్ట్ర కమిటీ సందర్శించడం జరిగిందన్నారు. చనిపోయిన ప్రతి పిల్లవాడు మైనర్ కావున వాళ్లకు ఎలాంటి ప్రభుత్వ పథకాలు వర్తించవని, కాబట్టి ప్రభుత్వం తరుపు ఒక్కొక్కరికీ రూ.25,00,000/- ఇవ్వాలని మాల మహానాడు డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. మంత్రి శ్రీధర్‌బాబు ఇట్టి విషయంపై ప్రత్యేక చొరవ చూపి ప్రభుత్వం నుండి అందాల్సిన ఎక్స్‌గ్రేషియా తొందరగా అందించాలని కోరారు. ఈసంఘటన పూర్తిగా పర్యవేక్షణ లోపంతోనే జరిగిందని భావిస్తూ, పర్యవేక్షణ అధికారులను వెంటనే విధులనుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు కందుగుల రాజన్న, మాజీ జిల్లా అధ్యక్షులు పసుల అశోక్, కాళేశ్వర మాజీ డైరెక్టర్, రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు బండి రాజన్న, మండల నాయకులు బోడ బాపు, తదితర మాల నాయకులు పాల్గొన్నారు.

## కౌండిన్య కళ్యాణ మండపమే లక్ష్యంగా గౌడ వెల్ఫేర్ సొసైటి

నర్సంపేట, జూన్ 8, ప్రభాతవార్త



నర్సంపేట డివిజన్ పరిధిలో కౌండిన్య కళ్యాణ మండపం లక్ష్యంగా గౌడ వెల్ఫేర్ సొసైటి అడుగులు వేసిందని గౌడ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షుడు గండి లింగయ్య అన్నారు. ఆదివారం గౌడ సంక్షేమ సంస్థ 3వ ఆర్థిక మహాసభ అధ్యక్షుడు గండి లింగయ్యగౌడ్ అధ్యక్షతన పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో జరిగింది. ఈ నేపథ్యంలో వార్షిక నివేదికను అధ్యక్షుడు ప్రవేశపెట్టి సంస్థ స్థితిగతుల పట్ల వివరించారు. నర్సంపేట డివిజన్ పరిధిలో గల గౌడ వెల్ఫేర్ సంస్థ గత మూడు సంవత్సరాలుగా వివిధ రూపాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. అలాగే భవిష్యత్ కార్యాచరణ పట్ల సభ్యులకు వివరించారు. నమ్మకంతో సమాజ సేవతో ముందుకుపోతున్న గౌడ వెల్ఫేర్ సొసైటీలో ఎలాంటి అపోహలు ఉండవని తెల్పి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గండి నర్సయ్యగౌడ్, కార్యదర్శి ఊడుగుల శ్రీనివాస్‌గౌడ్, ఆర్థిక కార్యదర్శి గండి రాముగౌడ్, రామగిరి సుధాకర్‌గౌడ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కారుపోతుల విజయ్‌కుమార్‌గౌడ్, బూర వేణుగౌడ్, రావుల లక్ష్మినారాయణగౌడ్, గంధం చంద్రమౌళిగౌడ్, కక్కెర్ల అశోక్‌గౌడ్, తాళ్లపల్లి చంద్రమౌళిగౌడ్, కందుల శ్రీనివాస్‌గౌడ్, గిరగాని సాంబయ్యగౌడ్, వల్లాల శ్రీహరిగౌడ్, విజయ్‌గౌడ్, ప్రముఖులు వేములసాంబయ్యగౌడ్, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, తండ సారంగపాణిగౌడ్, వేముల రవిగౌడ్, గంప రాజేశ్వర్‌గౌడ్, పీఈటి శ్రీలతగౌడ్, సభ్యులు గౌడ సంఘం సభ్యులు, సర్వ సభ్యులు పాల్గొన్నారు.

## మేడిగడ్డ ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

-రక్షణ చర్యలు చేపట్టడంలో సర్కారు విఫలం

-మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మహదేవపూర్, జూన్ 8, ప్రభాతవార్త



మేడిగడ్డ ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మహదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మేడిగడ్డ బ్యారేజ్ వద్ద గల్లంతైన యువకుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మేడిగడ్డ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగానే పక్కన పెట్టిందని, అక్కడ వరద ప్రవాహం పెరుగుతుందని తెలిసినా కనీసం అక్కడ ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే అభం శుభం తెలియని ఆరుగురు పిల్లలు ప్రాణాలు కోల్పోయారని, ఇందుకు గాను ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఒక్కో బాధిత కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా అందించి అన్ని విధాల ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. మేడిగడ్డ ప్రాజెక్టు వద్దకు పర్యాటకుల తాకిడి పెరిగే అవకాశం ఉందని, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా అక్కడ ప్రభుత్వం రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. వారివెంట బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు ఉన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైనవిద్య

*హసన్ పర్తి, జూన్ 8, ప్రభాతవార్త.*

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమములో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు భాగస్వాములై ప్రభుత్వ పాఠశాలలకే తమ పిల్లలను పంపి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని 55వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి జక్కుల రజిత వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం బడిబాట సందర్భంగా భీమారం ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కార్పొరేటర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు తమ సహకారాన్ని భీమారం ప్రభుత్వ పాఠశాలకు అందిస్తామని, భీమారం ఉన్నత పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని, ఏమైనా అసౌకర్యాలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని వారు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ఉన్నారని, దాంతోపాటు ప్రతి సబ్జెక్టులో వారు అనుభవజ్ఞులని వారు తెలిపారు. తల్లిదండ్రులు బడిబాటలో ఉపాధ్యాయులకు సహకరించి భీమారం ఉన్నత పాఠశాలలో తమ పిల్లలను భీమారం ఉన్నత పాఠశాలలో చేర్పించాలని వారు ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, రెండు జతల యూనిఫామ్, రాగి జావతో పాటు నాణ్యమైన విద్య అందించడానికి కృషి చేస్తుందని తెలిపారు. భీమారం ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం తో పాటు, సైన్స్ ల్యాబ్, గ్రంథాలయము తోబాటు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ ద్వారా డిజిటల్ బోధన కొనసాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చేరాలు, శ్రీధర్, శ్రీలత, రాణి సంయుక్త దేవి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు




## గోపినాథ్ అకాల మరణం బాధాకరం



*జూన్ 8, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:భారత రాష్ట్ర సమితి పార్టీ కుటుంబ సభ్యులు, జూబ్లీహిల్స్ శాసనసభ్యులు శ్రీ మాగంటి గోపీనాథ్ అకాల మరణం ఎంతో దురదృష్టకరం, బాధాకరమని వారికి భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా పక్షాన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నామని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఆదివారం రోజున వారికి నివాళి కార్యక్రమాన్ని నిర్వహించారు. మాగంటి గోపీనాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారుకార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్, సీనియర్ నాయకులు జానకి రాములు, డివిజన్ అధ్యక్షులు సదాంత్, ఖలీల్,చందర్, నాయకులు ఇమ్మడి రాజు, శ్రీధర్, ఇస్మాయిల్, సుధాకర్, రవి, ప్రశాంత్, రాకేష్ యాదవ్, వినీల్, స్నేహిత్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం

*శాయంపేట, జూన్ 8, (ప్రభాతవార్త)*



అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం శాయంపేట మండలంలోని పలు గ్రామాల్లో ఇందిరమ్మ గృహ నిర్మాణ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై కొబ్బరికాయ కొట్టి ఇంటినిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పట్టాలను పంపిణీ చేశారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష ్యమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సొంతింటి కళను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇండ్లను నిర్మించుకోవాలని వెల్లడించారు. హౌసింగ్ పీడీ రవీందర్, పరకాల ఆర్డిఓ కె నారాయణ, తహసిల్దార్ కె సత్యనారాయణ, ఎంపీడీవో ఫణి చంద్ర, ఏవో గంగ జమున, పిఆర్ఏఈ శ్రీలత, మండల మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పగలు వేడితో పగుళ్ళు రాత్రి చలితో నెగళ్ళు

*(పరకాల ప్రభాత వార్త)*

రుతుపవనాలు ముందస్తు రాక.. రోహిణి కార్తిలో కురిసిన వర్షం.. తదనంతరం ముఖం చాటేసిన వైనం. దరిమిలా వాతావరణం విచిత్ర వేషధారణ ధరించింది. పగటివేళ ఎండ వేడితో భూమి నెర్రలు పగుళ్ళు బారుతోంది. రాత్రి సమయం వినూత్న రీతిలో చలి తీవ్రత రూపిస్తోంది. ఆ శీతల వాతావరణాన్ని తట్టుకోవాలంటే చలినెగళ్ళు ఏర్పాటు చేసుకునే దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. పరకాల ప్రాంతంలో రోహిణి కార్తెలే వర్షాలు కురిస్తే పంటలు బాగా పండుతాయనేది అన్నదాత ఆశ. అయితే కార్తె ప్రారంభంలో కురిసిన అరకొర వర్షాలతో రైతులు దుక్కులు సిద్ధం చేసుకుని ఖరీఫ్ సాగుకు సన్నద్ధమయ్యారు. కాగా రోహిణి కార్తె పూర్తి కాకముందే వరణుడు కన్నెర్రజేశాడు. దాంతో దుక్కులు తయారు చేసుకున్న రైతులు విత్తనాలు విత్తడానికి సర్వదా సిద్ధంగా ఉన్నారు. అలాంటి తరుణంలో నైరుతి రుతుపవనాలు బలహీనపడడంతో రైతులు కూడా డీలా పడిపోయారు. మరోవైపు వ్యవసాయ అధికారులు ముందస్తుగా విత్తనాలు విత్తకూడదని సూచిస్తున్నారు. ఇప్పటికే తొలకరి వర్షాలతో నారుమళ్ళు నాటు వేసుకోవడానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ వర్షాకాలంలో అధిక వర్షపాతం నమోదవుతుందని వాతావరణ శాఖ ఆశలు రేపింది. పగుళ్ళు బారుతున్న నేలలో విత్తనాలెలా విత్తాలి. ముదురుతున్న నారుమళ్ళ పరిస్థితి ఎట్లా అని రైతులు సతమతమవుతున్నారు.

## ధరలు పెంచడంతో ప్రభుత్వానికి ఆదాయం

*(ప్రభాతవార్త పరకాల)*

ప్రభుత్వం మద్యం ధరలు పెంచి ఆదాయం పొందుతోంది. దీనితో మద్యం వ్యాపారులు లక్షలాది రూపాయల లాభం అందుకుంటున్నారు. వెరసి దోపిడీకి గురవుతోంది మద్యపాన ప్రియులు. పరకాల ప్రాంతంలోని వైన్ షాపుల నిర్వాహకులు ఇదే దన్నుగా దండిగా దండుకుంటున్నారు. ప్రభుత్వం క్వాటర్ కు రూ.10 పెంచితే, ఇక్కడ 90 ఎంఎల్ మద్యానికి కూడా క్వార్టర్ కు సమానంగా రూ.10 అదనంగా తీసుకుంటున్నారు. అదే బెల్ట్ షాపుల్లో రూ.150 ఉన్న క్వాటర్ కు రూ.220 తీసుకుంటున్నారు. వైన్స్ షాపుల కంటే బెల్ట్ షాపుల వ్యాపారులకే అధిక లాభం సమకూరుతోంది. దీంతో వైన్ షాపు యజమానులు బెల్ట్ షాపు నిర్వాహకులకు వెన్నుదన్నుగా ఉండి ప్రోత్సహిస్తున్నారని మద్యపాన ప్రియులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఎందుకంటే బస్ స్టేషన్ సెంటర్ లో ఒక్క వైన్ షాపు మాత్రమే ఉంది. మిగతా వైన్ షాపులకు వెళ్లాలంటే కిలోమీటరు దూరం దాకా వెళ్లాలి. విచిత్రం ఏమిటంటే బస్ స్టేషన్ చుట్టూరా బెల్ట్ షాపులే అధికం. ఉదయాన్నే పనులకు వెళ్లేవారు, ప్రయాణికులు మద్యానికి బానిసైన వారు. పెగ్గు పడందే కదలలేని అనారోగ్య స్థితికి చేరువైన అనేకమంది ఉన్నారు. కాగా వైన్ షాపుల కంటే బెల్ట్ షాపుల్లో అమ్మకాలే అధికంగా ఉంటున్నాయని మద్యపాన ప్రియులు అంటున్నారు. దీనిని ఆసరా చేసుకుని ఉదయం 10 గంటలకు తెరువాల్సిన ఉదయం 11 గంటల వరకు తీయడం లేదు. దీని ఆంతర్యమేమిటనేది ఎక్సైజ్ అధికారులకే ఎరుక అని అంటున్నారు.

## పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

*పరకాల జూన్ 8 (ప్రభాత వార్త)*



పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష ్యమని,అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం పరకాల పట్టణంలోని 8వ వార్డు, సీతారాంపురం,9వ వార్డు,13వ వార్డులోని సి ఎస్ ఐ కాలనీ లో ఇందిరమ్మ ఇళ్ళకు భూమి పూజ కార్యక్రమంలో అయన పాల్గొనీ ఇంటినిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ కాపీలను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష ్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు..పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. లబ్ధిదారులకు విడుదలవారీగా రూ 5లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు.అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు.ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని, పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇండ్లను నిర్మించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఎక్కబోయి క్రింద పడి చనిపోయిన ప్రయాణికుడు

*జూన్ 8, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*





:ఆదివారం సాయంత్రం 6 గంటలకు హనుమకొండ బస్టాండ్ లో వరంగల్ 1 డిపో కి చెందిన హైదరాబాద్ కు వెళ్లే రాజధాని బస్ నెంబర్ గిబి03 ్ర0061, డ్రైవర్ కే. రవి స్టాఫ్ నెంబర్ 220109 అనే డ్రైవర్ డిపోలోంచి బస్సును హనుమకొండ బస్టాండ్ ప్లాట్ ఫామ్ నెంబర్ 3 కి తీసుకొని వస్తుండగా స్థానిక హనుమకొండ రెడ్డి కాలనీ, రోడ్ నెంబర్ 1 కి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ దండి రాకేష్ వయసు 38 సంవత్సరాలు, అతని భార్య పి. రాధిక ఇద్దరూ డిపోలోంచి బస్సు బయటకు వచ్చి ప్లాట్ ఫామ్ మీదకు వస్తున్న క్రమంలో భర్త రాకేష్ బస్సుకి ఎదురుగా పరిగెత్తుకుంటూ సీటు కొరకు వెళ్లి స్లిప్పయి క్రింద పడటంతో తలకు బలమైన గాయం తగలడంతో తలకు తీవ్ర రక్తస్రావం జరిగింది. వెంటనే ఆర్టీసీ సెక్యూరిటీ సిబ్బంది స్టేషన్ మేనేజర్ ఏపీ కుమార్ స్థానిక పోలీసు వారికి, మరియు 108 కి ఫోన్ చేయగా 108 వారు వెంటనే ఎంజీఎం కి తరలించారు. విషయం తెలిసిన వెంటనే డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) కేశరాజు భాను కిరణ్, వరంగల్ 2 డిపో మేనేజర్ వి. జ్యోత్స్న ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఎంజీఎం తరలించిన కొద్దిసేపటికె ఆ వ్యక్తి చనిపోయినట్లు తెలిసింది.

## ఎక్సైజ్ కాలనీలో వీధి ద్విపాలు లేక నిర్మానుష్యంగా మారిన కాలనీ

*ప్రభాతవార్త సుబేదారి:*

హనుమకొండ సుబేదారిలోని ఎక్సైజ్ కాలనీ రోడ్ నెంబర్ 3 లోగల లక్ష్మీ ్మ గణపతి దేవస్థానం కాలనీలో వీధి ద్వీపాలు లేక నిర్మానుష్యంగా మారి రాత్రిపూట ప్రయాణికులు కాలనీవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు తక్షణమే మున్సిపాలిటీ ఎలక్ట్రిసిటీ సిబ్బంది చొరవ తీసుకొని ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు



## ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణం పార్టీకి తీరని లోటు

### బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి

**ములుగు, జూన్ 9, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణం పట్ల బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ జడ్పీ చైర్పర్సన్ బడే నాగజ్యోతి గారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి మరణానికి చింతిస్తూ తన సంతాపాన్ని ప్రకటించారు. వారి మరణం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.ఎంతో కష్టపడి రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగిన మాగంటి గోపీనాథ్ ఎంతో సామ్యుడుగా ప్రజానేతగా పేరు



సంపాదించారని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, హైదరాబాద్ నగర సీనియర్ రాజకీయ నాయకుడిగా మాగంటి తనదైన స్థానాన్ని సంపాదించుకున్నారని అన్నారు.మాగంటి గోపీనాథ్ మరణంతో శోకతప్తులైన కుటుంబ సభ్యులు, మిత్రులు, అభిమానులకు బడే నాగజ్యోతి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## ములుగు వార్త

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం

### మల్లంపల్లి మండల పార్టీ అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్

**ములుగు, జూన్ 8, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణం యావత్ రాష్ట్ర ప్రజలకు తీరనిలోటని మల్లంపల్లి టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్ అన్నారు. ఎంతో కష్టపడి రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగిన మాగంటి గోపీనాథ్ ప్రజల మనిషిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించి , పిలిస్తే పలికే నేతగా అనునిత్యం ప్రజలతో ఉండే నాయకుడిగా హైదరాబాద్ నగర సీనియర్ రాజకీయ నాయకునిగా తనదైన ముద్ర వేసుకున్నారని తెలిపారు. తాను ఇక లేరన్న విషయాన్ని జూబ్లీహిల్స్ ప్రజలు నాయకులు నమ్మలేక పోతున్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తు వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన తెలిపారు.

## యువకుడి మృతదేహానికి నివాళులర్పించిన ముంజాల

### యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదు

**ములుగు, జూన్ 8, ప్రభాతవార్త :** పత్తిపల్లి గ్రామానికి చెందిన కురెందుల రామచంద్ర ఉపాధ్యాయుడు వారి కుమారుడైన కురెందుల విజయ్ యువకుడు శనివారం రాత్రి అనారోగ్యానికి గురై మరణించగా విషయం తెలుసుకున్న ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ విజయ్ భౌతికకాయంపై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువకులు సమాజానికి ఉపయోగపడే పరిస్థితుల్లో మత్తు పదార్థాలకు బానిసలై చనిపోవడం చాలా బాధాకరమని చాలామంది యువత అనారోగ్యాలకు గురై మరణించడం సమాజానికి తీరని లోటు అని ముంజాల అన్నారు. యువత సన్మాన మార్గంలో నడవాలని ముంజల అన్నారు. చాలామంది యువత చిన్న వయసులోనే చనిపోతున్నారని



ముంజల అన్నారు. యువత మంచి మార్గంలో నడవాలని యువత సామాజిక మార్గ నిర్దేశకులు అని ముంజాల అన్నారు. నేటి యువత దేశభక్తులని దేశం సన్మానం మార్గంలో నడవాలంటే యువత దేశానికి అవసరమని ముంజాల అన్నారు. అటువంటి యువత యుక్త వయసులోనే మరణించడం దేశానికి లోటు కూడా అని ముంజాల అన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కాకులమర్రి లక్ష్మణరావు

*ములుగు, జూన్ 8, ప్రభాతవార్త :*



జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డినీలిమ దంపతుల ముద్దుల మనమరాలు, అనురాగ్సంజన దంపతుల కుమార్తె చిన్నారి ఆద్యకు 21 రోజుల వేడుక నియో కన్వెన్షన్ జన్వాడలో జరగగా, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆహ్వానం మేరకు టిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్ మణ్ బాబు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.

## దేవదాసు ను సన్మానించిన ఎమ్మెల్యే వేముల వీరేశం


*చిట్యాల, జూన్ 8, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం శాల్లోతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య, కాటం వెంకన్న, బెల్లి సత్తయ్య, ఎద్దులపురి కృష్ణ, బొబ్బలి రాంరెడ్డి, దేశపాక రాజేష్, ఫరీద్, కొల్లోజు వెంకటేశ్వర్లు, ఇమ్రాన్, చోళ్ళేటి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఐసెట్ 2025 సెట్ విడుదల చేసిన ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకృష్ణారెడ్డి.

*నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 8*




ఎంబీఏ మరియు ఎంసీఏ అడ్మిషన్ల కొరకు నిర్వహించే తెలంగాణ ఐసెట్ 2025 ప్రశ్నాపత్రాల సెట్ ను ఆదివారం ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకృష్ణారెడ్డి ఎంజియూలో విడుదల చేశారు. తొలి విడత పరీక్షకు " ఈ" సెట్ ను లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేశారు. మూడు విడతలుగా జరగనున్న కంప్యూటర్ ఆధారిత పరీక్షకు సెట్ను పరీక్షకు ముందు విడుదల చేస్తారు.ఈ కార్యక్రమంలో ఐసెట్ 2025 చైర్మన్ ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్, ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఆచార్య ఇటికాల పురుషోత్తం, ఆచార్య శ్రీరామ్, ఆచార్య ఇక్బాల్, కన్వీనర్ ఆచార్య అల్వాల రవి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు బీరువాలు, స్పోర్ట్స్ మెటీరియల్ అందజేత


*కట్టంగూర్, జూన్ 8, ప్రభాతవార్త*



బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని కలిమెర ప్రాథమిక పాఠశాలకు ఆ గ్రామ మాజీ సర్పంచ్ కంచర్ల రామకృష్ణారెడ్డి, వారి కుమారులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు బీరువా, 2 ర్యాక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అంబటి అంజయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నర్రా సరళ , కంచర్ల శ్రీనివాస్ రెడ్డి సుధాకర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి ,జితేందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయురాలు మరుధ్వతి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు రేణుక , సాహితి రాములమ్మ ,శోభ, తల్లిదండ్రులు గ్రామస్తులు , యువకులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలను ఘనంగా సన్మానించారు.

## అడ్లూరి లక్ష్మణ్‌కి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం

*నకిరేకల్ ప్రభాతవార్త జూన్ 8*



నేడు తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రివర్యులు గా ప్రమాణ స్వీకారం చేయనున్న అడ్లూరి లక్ష్ మణ్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ , , గువ్వల మహేష్ ఉన్నారు.

## ఆక్రమణకు గురవుతున్న రోడ్లు

*నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 8*

నక్కలపల్లి ,తొండల్ వాయి వెళ్లే రోడ్లు అక్రమంగా దున్నడం వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు, నల్లరోడును అనుకోని దున్నడం వలన ఎదురుగా ఏదైనా వాహనం వచ్చినట్లయితే ఇంకో వాహనం వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని ఆ దారిలో ప్రయాణించే వాహన చోదకులు కోరుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిపై ఇలా దున్నడం ఎంతవరకు సమవజసం అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# రాజీ మార్గమే రాజా మార్గం

## పసర ఎస్ ఐ ఏ. కమలాకర్



**గోవిందరావుపేట ప్రభాతవార్త** రాజీమార్గం రాజా మార్గమని, కక్షలు కార్పణ్యాలతో ఏమి సాధించలేమని,రాజీపడితే ఇద్దరు గెలిచినట్టేనని ఈ నెల 14 వరకు జరిగే లోక్ అదాలత్ ద్వారా ఇరువర్గాల కక్షిదారులు అంగీకారంతో సత్వర పరిష్కారం పొందవచ్చు అని,పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్ అన్నారు.ఈనెల సోమవారం 09.06.2025 నుండి 14.06.2025 శనివారం వరకు లోక్ అదాలత్ జరుగుతుంది. కావున, జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని గోవిందరావు పేట మండల ప్రజానీకానికి సూచించారు. లోక్ అదోలా ద్వారా సత్వర నయం జరుగుతుందని రాజీ పడదగిన కేసులలో కొట్టుకున్న కేసులు,చిన్న చిన్న దొంగతనాలు,భార్య భర్తల గొడవల వల్ల అయిన కేసులు,రోడ్ యాక్సిడెంట్ కేసులు, చీటింగ్ కేసులు,డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు,ఓపెన్ డ్రింకింగ్ కేసులు,పెట్టి కేసులు,గేమింగ్ యాక్ట్ కేసులుభూమి కి సంబందించిన కేసులు ఉన్నట్లయితే వాటిని ఈ లోక్ అదాలత్ కు సోమవారం ఉదయం 09 గంటలకు ములుగు కోర్టుకి వెళ్లి, రాజి పడి కేసులలో కక్షిదారులు రాజీపడాలని సూచించారు. అదేవిధంగా కోర్టు కి వెళ్లేటప్పుడు మీ వెంట ఆధార్ కార్డ్, ఫోటో తీసుకొని వెళ్లాలని, రాజీమార్గం రాజా మార్గమని చిన్నచిన్న కేసులతో కక్షలు పెంచుకొని కోర్టులచుట్టూ తిరుగుతూ సమయాన్ని డబ్బులను వృధా చేసుకోవద్దని మండల ప్రజలకు ఎస్ఐ కమలాకర్ సూచించారు.

# ప్రజలను దోపిడి చేస్తే పుట్టగతులు ఉండవు

**ఇందిరమ్మ ఇండ్లలో వసూలు రాజాలేవరో ప్రజలకు తెలుసు,**
**రాజీవ్ వికాసమైన అదిచారు లు ఖచ్చితంగా ఉండాలె,**
**బి ఆర్ ఎస్ బృందం సూచ నలు,**

**తాడ్వాయి ప్రభాతవార్త జూన్ 8** ప్రజలను దోపిడిచేస్తె ప్రజలు పుట్టగతులు ఉండవని బి ఆర్ ఎస్ బృందం ద్వజమెత్తారు, మండలంలోని కాటాపురంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆబృందం మాట్లాడారు. సినియర్ నాయకుడు మాజి జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు అదికారంలోకి వచ్చాక వాళ్ల అసలురంగు భయటపడిందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను పేదలకు పంపిణి చేయమని ప్రభుత్వం గ్రామస్తాయి, మండల స్తాయి నాయకులకు సూచించిన్నారు. కాని తెరవెనుక బడాబాబులు ఉండి చిన్నవాళ్లకు పంపిణి చేయించి బదనామం చేశారన్నారు నియెజక వర్గంలో పంపిణి మండలాల్లో అవక తవకలు జరిగాయని వాళ్ల ఇష్టం ఉన్నవాళ్లకు ఇచ్చుకున్నారని గ్రామాల వారిగా లబ్దిదారులే రోడ్డెక్కి వీళ్ల అవినీతిని భయటపెట్టారన్నారు. అంతేకాకుండా ఇకనైనా ఇందిరమ్మ ఇండ్లు పేదలకు అందేవిదంగక నియేజకవర్గ ఎమ్మెల్యే చూడాలన్నారు. ఏమండలంలో చూసినా బహిరంగ వసూలు చేస్తుండటం ప్రజలె ఆరోపించడం అవినీతికి పాల్పడటం కాదా? అని ప్రశ్నించారు. మాజి మండల అద్యక్షులు దిడ్డిమోహన్ రావు మాట్లాడుతు చెట్టుపేరు చెప్పికాయలు అమ్ము కున్నట్లుగా ఉందన్నారు. కాటాపురంలో పేదలకు అదికారులు ఇండ్లపట్టాలు ఇవ్వగా పంపిణిచేయకుండా అదిచారులచేత కాంగ్రేసు నాయకులు తెరవెనుక ఉండి రాజకీయం చేస్తూ అడ్డుపడుతున్నారని ఆరోపించకరు. ఇప్పటికైనా ఆ ఇఅడ్లస్థలాలను పట్టాలు ఉన్నవాళ్లకు పంపిణీచేసి మీనిజాయిని నిరూపించు కోవాలని హితవు పలికారు. ఈకార్యక్రమంలో సీనియర్ నేతలు జాజచెంద్రం, నూశెట్టిరమేష్, పుల్లూరి గౌరమ్మ, సయ్యద్ హుస్సేన్, దిలావర్ ఖాన్, రంగుసత్యం,,అరెంకృష్ణ ఇందారపులాలయ్య, బందెల వెంకన్న, రజాక్, సాయిరిలక్ష్మి నర్సు, లంజపెల్లిరాంబాబు, ఎల్ వెకటేష్, తదితరులు.



# కరాటే నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు అన్ని రంగాలలోనూ రాణిస్తారు





*నల్గొండ టౌన్ జూన్ 8, ప్రభాతవార్త:*

క్రీస్తు పూర్వం 3400 ఏళ్ల క్రితం భారతదేశంలో పుట్టి ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన యుద్ధ కళ కరాటే అని కరాటే నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు అన్ని రంగాల్లో ఉన్నతంగా రాణిస్తారని దక్షి ణ భారత జెకెఏ చీఫ్ రాపోలు సుదర్శన్ మాస్టర్, యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎడ్ల సైదులు, ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం కార్యనిర్వాహక కార్యదర్శి నర్సిరెడ్డి అన్నారు. ఆదివారం నల్గొండ పట్టణంలోని ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రంలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కరాటే నేర్చుకోవడం ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణ ఆత్మస్థైర్యం ఆరోగ్యంతో పాటు చదువుల్లో రాణిస్తూ జీవన నైపుణ్యాలు పెంపొందించుకొని సకల కళలలోను రాణిస్తారని అన్నారు. విద్యార్థుల నైతిక విలువలతో కూడిన విద్యార్థులుగా ఎదగడం ద్వారా అభ్యుదయకర సమాజాన్ని నిర్మించగలమన్నారు. చిన్నతనం నుండే విద్యార్థులు కరాటే ఇతర ఆటలు ఆడడం ద్వారా మానసిక పరిపక్వత చెందుతారని ఆ విద్యార్థులే అన్ని రంగాల్లో వికసిస్తారని తెలిపారు. మా విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గతంలో గ్రూప్ 2, ఎస్సై, కానిస్టేబుల్ కోచింగ్ లు ఇచ్చామని సలహాలు సూచనలు చేసినామని గుర్తు చేశారు. ఉచిత కరాటే శిక్షణను రెగ్యులర్ గా నిర్వహిస్తున్నామని, ఇక్కడ నేర్చుకున్న విద్యార్థులు జాతీయ రాష్ట్ర స్థాయిలో పథకాలు సాధించారని అన్నారు. దీనిని మరింత విస్తరించినందుకు ఎక్కువ మంది విద్యార్థులకు ఉచితంగా కరాటే శిక్షణ ఇప్పిస్తామన్నారు. ఉచితంగా నిర్వహిస్తున్న పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు గ్రంథాలయం, స్టడీ హాల్ ఉపయోగించుకోవాలని సూచించారు. జపాన్ కరాటే అసోసియేషన్ దక్షి ణ భారత రాష్ట్రాల చీఫ్ ఎగ్జామినర్ గా సెన్సాయ్ సుదర్శన్ మాస్టర్ మాట్లాడుతూ.. కరాటే ఒలంపిక్ లో మరియు స్పోర్ట్స్ అథారిటీలో భాగమై నందున విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. కనుక తల్లిదండ్రులు తమ పిల్లలను కరాటే శిక్షణకు పంపించాలని గతంలో నల్గొండ, నకిరేకల్ రాష్ట్రస్థాయి కరాటే పోటీలను మరియు జనవరిలో అంతర్జాతీయ కరాటే పోటీలను హైదరాబాద్ లో నిర్వహించినట్లు గుర్తు చేశారు. అన్ని రకాల స్కూల్ గేమ్స్ లో భాగంగా కరాటే ఉంటుందని అందుకే విద్యార్థులకు కరాటే కూడా ఒక క్రీడగా ఉందని, విద్యార్థులు అందరూ కరాటే నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎడ్ల సైదులు, ఎంవిఎన్ ట్రస్ట్ కార్యనిర్వాహక కార్యదర్శి నర్సిరెడ్డి, జెకెఏ జిల్లా అధ్యక్షులు నగేష్, చీఫ్ ఎగ్జామ్ రాపోలు సుదర్శన్ మాస్టర్ బృందం, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి

*కట్టంగూర్, జూన్ 8, ప్రభాతవార్త*

కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన యామగోని శంకర్ గౌడ్ కళమ్మ కుమారుడు యువజన కాంగ్రెస్ నాయకుడు యామగోని వెంకట్ గౌడ్ ప్రసన్న ల వివాహనికి కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆశీర్వదించిన వారిలో గౌడ సంఘం అధ్యక్షులు కొంపెల్లి యాదయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివ శంకర్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, గోశిక అంజన్ కుమార్, కాపుగంటి నరేష్, ఐతగోని సైదులు గౌడ్, బొమ్మగాని మహేష్, రెడ్డిపల్లి శ్రీను, పొడిచేటి జున్ను, మద్దెల గణేష్, కొంపెల్లి శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*



పసర గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆదివారం భూమి పూజ నిర్వహించారు.పసర కాంగ్రెస్ పార్టీ యూత్ గ్రామ అధ్యక్షుడు కొల్లు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన, ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొంది కిరణ్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాడబోయిన రవి, ముఖ్యఅతిథిలుగా పాల్గొని కొబ్బరికాయ కొట్టి, భూమి పూజ నిర్వహించి ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సొంతింటి కలను నెరవేర్చాలని ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# శుభకార్యాల్లో కాంగ్రెస్ సీనియర్ నేత మడెపూర్ణి

**ఏజెన్సీ గ్రామాలలో సుడిగాలి పర్యటన,**
**తండ్రిబాటలె కూతురు ప్రజలతో మమేకం,**
**ఆదర్శ వివాహ పెళ్లిజంటకు అభినందనలు.**

తాడ్వాయి ప్రభాతవార్త జూన్ 08 ఏజెన్సీప్రాంతంలోని గ్రామాలలో జరుగుతున్న శుభకార్యాలలో మడెపూర్ణిమ హజరై ప్రజల అభిమానం



పొందుతున్నారు. తాడ్వాయి మండలంలో మూడురోజులుగా సుడిగాలి పర్టనచేశారు, మండలంలోని పంబాపురంలో మద్దెల సమ్మయ్య హెడ్మాస్టర్ కుమారుడు నిరుపేదరాలును ఆదర్శవివాహం చేసుకుని అందరి అభినందనలు పొందారు,కాంగ్రేసు సీనియర్ నాయకురాలు మడేపూర్ణిమ ఆ శుభకార్యానికి హజరయి ఆ నూతనజంటను అభి నందింటారు. నర్సాపురం, దామెరవాయి, తాడ్వాయి, గంగారం, జెగ్గారం, భూపతిపురం గ్రామాలలో పర్యటించారు, ప్రజల యేగక్షేమాలు, పాడిపంటల ఏవిదంగా ఉన్నాయె అడిగితెల్సుకున్నారు. తనతండ్రి ఎట్టివెంకటనర్సయ్య సర్పంచుగా 20 ఏండ్లు ఏకదాటిగా పనిచేసి గంగారంతో పాటు మండల వ్యాప్తంగా మంచిపేరు కీర్తులు పొందారని తెలిపారు. కాంగ్సేసుపార్టికి ఎనలేని సేవలను అందించారని ఆయనసేవలను కొనియాడారు. ఎట్టివెకటనర్సయ్య కూతురు మడెపూర్ణిమ తండ్రిబాటలో నడుస్తూ కాంగ్రేసు పార్టికి సేవలను అందిస్తూ ప్రజలతో మమేకం అవుతు మన్ననలు పొందుతున్నారు. కార్యకర్తలకు చేదోడు వాదోడుగా నిలుస్తూ, నాయకుల సూచనలు, సలహాలు తీసుకుని పనిచేస్తున్నట్లు తెలిపారు.

## ఒకే దేశం, ఒకే ఎన్నిక బిజేపీతోనే సాధ్యం

బయ్యారం,జూన్8,ప్రభాతవార్త:



దేశంలో ప్రధాని మోదీ నాయకత్వంలోనే మార్పు సాద్యమవుతుందని బిజెపి జిల్లా అధికారి ప్రతినిధి దోమల మహేష్ అన్నారు. ఆదివారం బయ్యారం బిజెపి మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ అధ్యక్షతన వన్ నేషన్, వన్ ఎలక్షన్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని శ్రీనివాస్ మాట్లాడుతూ ఒకే దేశం, ఒకే ఎన్నిక ప్రధాని మోదీ తోనే సాద్యం అన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి ఏళ్లు గడుస్తున్నా ఇంకా బ్రిటిష్ విధానాలను అవలంభిస్తున్నామని విమర్శించారు. దేశంలో ఎన్నికల సమయంలో మంత్రులు, నేతలు ఆయా రాష్ట్రాలకు ప్రచారాలకు వెళ్లడం వల్ల వారి నియోజకవర్గంలో సమయాన్ని కేటాయించలేకపోతున్నారన్నారు. ఎన్నికల వచ్చినప్పుడల్లా ఉపాద్యాయులు మూడు నెలల పాటు శిక్షణ తీసుకుంటూ అదే పనిలో ఉంటున్నారని దీంతో పనిగంటలు వృధా అవుతున్నాయన్నారు. దేశంలో ఒకేసారి ఎన్నికలు జరిగితే అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక విషయంలో మేధావులు, అన్నివర్గాల ప్రజలు ఆలోచన చేయాలన్నారు. రామారావు, తుమ్మల శ్రీనివాస్, ఊకె రామ్మూర్తి, బొల్లి రామ్మూర్తి, శ్రీనివాస్, చంద్రయ్య, క్రాంతికుమార్, జై ప్రసాద్, రాంబాబు, విశ్వేశ్వరరావు, ఉపేంద్ర, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ ప్రతిష్టతను అంతర్జాతీయంగా పెంచింది

**-బిజెపి భద్రాద్రికొత్తగూడెం**

**జిల్లాఉపాద్యక్షులు రామచంద్రనాయక్**

గార్ల, జూన్8 ప్రభాతవార్త:

ప్రదానమంత్రి నరేంద్రమోడి ఆద్వర్యంలో 11సంవత్సరాల సుపరిపాలన వికసిత్ భారత్ అమృతకాలంలో ఆపరేషన్ సిందూర్ విజయంతో దేశదౌత్య సామర్థ్యం మరోసారి నిరూపితమై భారతదేశ ప్రతిష్టతను అంతర్జాతీయంగా మరింతగా పెంచిందని భారతీయ జనతాపార్టి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాద్యక్షులు గుగులోత్ రామచంద్రనాయక్ అన్నారు. వికసిత్ భారత్ అమృతకాలం సేవ కార్యక్రమంలో భాగంగా బిజెపి మండల అద్యక్షులు నక్క శివకృష్ణ ఆద్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల కమిటి సమావేశంలో మైనార్టిరాష్ట్ర కార్యదర్శి రావూక విమల్‌కుమార్‌జైన్, జిల్లానాయకులు నేలం నాగేంద్రబాబు, లతో కలిసి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6గ్యారంటీలు అనగా 420హామీల మోసంగా గుర్తించడం జరిగిందని, ఇంధిరమ్మ ఇండ్లు అర్హులైన నిరుపేదలకు మంజూరు చేసి వారి సొంతింటి కలనేరవేర్చాల్సింది పోయి ఇంధిరమ్మ కమిటిల పేరుతో పార్టి కార్యకర్తలకు ఇచ్చుకోవడం దౌర్భాగ్య స్థితి అని ఆరోపించారు. 11సంవత్సరాల మోడి ప్రభుత్వ విజయాలు, రాష్ట్రకాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు బిజెపి పార్టి కార్యకర్తల ఆద్వర్యంలో ప్రతిఇంటికి చేరుకోవాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్ధుల గెలుపుకు కార్యకర్తలు అంకితభావంతో పనిచేసి కృషిచేయాలని కోరారు. రాష్ట్రబిజెపి పార్టి పిలుపులో భాగంగా పర్యావరణ దినోత్సవం, యోగాడే, శ్యాంముఖర్జీ బలిదాన్ దీవస్, ఎమర్జెన్సిడే విదించిన 50సంవత్సరాలు పూర్తి తదితర కార్యక్రమాలు విజయవంతంగా మండల పరిధిలో అన్నిగ్రామాలలో అమలు చేయాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్టి జిల్లా,మండల నాయకులు నేలం నాగేంద్రబాబు, గుగులోత్ దేవా, జక్క సత్యనారాయణ, గోన దేవేందర్, వట్టికూటి వీరస్వామి, గుగులోత్ రాంబాబు, జస్వంత్ ఠాగూర్, వెంగలి బుచ్చిబాబు, గోన సాయికృష్ణ, దామర్ల సుబాష్‌చంద్ర, గుగులోత్ గణేష్‌నాయక్, తదితరులున్నారు.



## ఒక్కో కార్డుపై 4,5కేజిల కటింగ్

**-సామాన్యులను దోచుకుంటున్న రేషన్ డీలర్లు**

**-రేషన్ దుకాణాల్లో లబ్ధిదారుల ఇక్కట్లు**

**-ఒక్కొక్కరి వేలిముద్ర నిర్ధారణకై 20నిమిషాల పైగా సమయం**

**-బారులు తీరిన లబ్దిదారులు**

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెల్ల రేషన్ కార్డుదారులకు వర్షాకాలం సందర్భంగా లబ్ధిదారులు ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశ్యంతో మూడు నెలల రేషన్ బియ్యాన్ని జూన్ నెలలోనే ఇవ్వాలని నిర్ణయించింది. ఇది కొంతమంది రేషన్ డీలర్లకు వరంగా మారింది. ఒక్కో కార్డుపై సుమారు 4,5కేజిల బియ్యాన్ని కటింగ్ చేస్తున్నారు. ఇదేంటని డీలర్లను లబ్ధిదారులు ప్రశ్నిస్తే అది అంతే మీ ఇష్టం ఉంటే తీసుకొండని లేకుంటే లేదని లబ్ధిదారులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారు. మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోనే కాకుండా జిల్లాలోని పలు రేషన్ దుకాణాల్లో ఇదే తంతు జరుగుతుందని లబ్ధిదారులు అంటున్నారు. ఇట్టి విషయంపై సంబందిత మండల, జిల్లా అధికారులు చొరవ తీసుకొని బియ్యాన్ని కటింగ్ చేస్తున్న రేషన్‌డీలర్లపై చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు.

**-రేషన్ దుకాణాల్లో లబ్ధిదారుల ఇక్కట్లు:**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒక్క నెలలోనే పంపిణీ చేయాలనే నిర్ణయంతో రేషన్ దుకాణాల వద్ద ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ప్రభుత్వాలు సన్నబియ్యం ఇస్తుండడంతో లబ్ధిదారులు పెద్దఎత్తున రేషన్ దుకాణాలకు వెళ్లడంతో దుకాణాల వద్ద తీవ్ర రద్దీ ఏర్పడింది. ఒక్కో రేషన్‌కార్డుకు మూడు సార్లు వేలిముద్ర పెట్టాల్సి రావడంతో సుమారు 20నిమిషాలకు పైగా సమయం పడుతుందని తద్వారా లబ్దిదారులు ఉదయం నుండి సాయంత్రం వరకు వేచి ఉండాల్సి వస్తుందని ఆరోపిస్తున్నారు. ఒకేసారి వేలిముద్ర పెట్టుకొని మూడునెలల రేషన్ బియ్యాన్ని ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు ప్రభుత్వాలను కోరుతున్నారు.

## కొత్తపేటగంధంపల్లి సంతను సీతంపేట రోడ్డుకు మార్చి ప్రారంభించిన ఎమ్మెల్యే

బయ్యారం, ప్రభాత వార్త, జూన్ 8.

బయ్యారం మండలం కొత్తపేటగంధంపల్లి గ్రామంలో ప్రతి ఆధివారం ఎంతో ట్రాఫిక్ తో నడిచే సంతను ప్రమాదాలు నీవరించడానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఊరకుంట చెరువుపై ట్యాంకు బండ్ నిర్మాణ పనులు తొందరగా పూర్తి కావస్తున్న సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఆదివారం కొత్తపేటగంధంపల్లి సంతను సీతంపేట రోడ్డుకు మార్చి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రోడ్డుపై ట్రాఫిక్ సమస్యలు లేకుండా, భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చేసిన ఎమ్మెల్యే కీ,జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ కీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయాలని మినీ ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దేందుకు ఎక్కువ నిధులు మంజూరు చేయాలని కోరారు. దానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అతి త్వరలో కొత్తపేట గంధంపల్లి గ్రామంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయిస్తానని హామీ ఇచ్చారు. కారుబోతుల రామ్మూర్తి, సురేష్, కొల్లిపాక రవి, పుల్లూరి బాలరాజు, పెనుగొండ పుల్లయ్య, బొమ్మ కంటి రాంబాబు, బుర్ర దుర్గారావు, కొండ సంతోష్, మరికంటి శ్రీను, భూక్య శ్రీను, బానోతు రాజు, పాతూరి శ్రీను, రామయ్య, యాకూబ్, కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త



## జేఈఈలో 64వ ర్యాంక్ సాధించిన సొనియాకు సన్మానం

మరిపెడ,జూన్8,ప్రభాతవార్త:



మండలంలోని లచ్చుతండాకు చెందిన సోనియా జేఈఈ ఎస్టీ కేటగిరిలో ఆల్ ఇండియా 63వ ర్యాంకు సాదించింది. నిరుపేద కుటుంబానికి చెందిన కిస్టు-సుజాతలు రోజువారి కలీ పనిచేసుకుంటూ తమ కుమార్తె సోనియాను ఈఎంఆర్ఎస్ సిఒఈ కురవి గురుకులంలో చదివిస్తున్నారు. ఈ క్రమంలో సోనియా జేఈఈ అడ్వాన్స్డ్ ఆల్‌ఇండియా కేటగిరిలో 63వ ర్యాంకు సాదించడంతో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి గుగులోతు రవి సన్మానించారు. నరేందర్, కిషన్, నీలా, జామ్లు, భగవన్య, శ్రీను, తండావాసులు పాల్గొన్నారు.

## మాగంటి గోపినాథ్ మరణం పార్టీకి తీరని లోటు

బయ్యారం,జూన్8,ప్రభాతవార్త:



బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని బయ్యారం బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు తాత గణేష్ అన్నారు. ఆదివారం వారి మరణానికి సంతాపాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కష్టపడి అంచెలంచెలుగా ఎదిగిన మాగంటి గోపినాథ్ ఎంతో సౌమ్యుడని, ప్రజల్లో మంచి నాయకునిగా పేరు సంపాదించాడని కొనియాడారు. మాగంటి గోపినాథ్ మరణంతో శోకసంద్రమైన కుటుంబ సభ్యులకు, మిత్రులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## బైక్ అదుపు తప్పడంతో వ్యక్తికి గాయాలు

బయ్యారం,జూన్8,ప్రభాతవార్త:



బయ్యారం మండల కంద్రంలోని ఎస్.బి.ఐ బ్యాంకు సమీపంలోని రహదారిపై వాహనదారుడు మద్యం మత్తులో బైక్ నడుపుతూ అదుపుతప్పి ప్రమాధానికి గురైనట్లు స్థానికులు చెబుతున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ద్విచక్ర వాహనం నడుపుతున్న జిల్లాలోని గుండ్రాతిమడుగు గ్రామానికి చెందిన తుంగర నాగేందర్‌కు బైక్ ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో 108వాహనంలో జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## జూన్ 30వరకు మూడు నెలల రేషన్ బియ్యం ఇవ్వబడును

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూన్8,ప్రభాతవార్త:

రేషన్‌కార్డుదారులకు జూన్ 30వ తేది వరకు జూన్,జూలై,ఆగస్టు మూడు నెలలకు సంబందించిన రేషన్ బియ్యాన్ని ఇవ్వడం జరుగుతుందని జిల్లా సివిల్ సప్లై అధికారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 15వరకు మాత్రమే రేషన్ బియ్యం ఇస్తారనేది తప్పుడు ప్రచారమని అట్టి ప్రచారాన్ని ఎవరు కూడా నమ్మవద్దన్నారు. ఈ నెల 30వరకు మూడు నెలలకు సంబందించి వేలిముద్రలను తీసుకొని రేషన్ బియ్యం అందజేయడం జరుగుతుందన్నారు.

# గ్రామాల్లో ఇందిరమ్మ రగడ

**జాబితాల్లో పేర్లు తొలగించారని ఆరోపన**

**నాయకులు డబ్బులు అడిగారని విమర్శ**

**స్థానిక నాయకులపై తీవ్ర వ్యతిరేకత**

**దిద్దుబాటు చర్యల్లోకి మంత్రి సీతక్క?**

*మంగపేట జూన్8, ప్రభాతవార్త.*

ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం స్థానిక కాంగ్రేస్ నాయకులు చేయబట్టి కాంగ్రేస్ పార్టీకి మచ్చ తెచ్చేలా ఉంది. మంగపేట మండలంలో ఇందిరమ్మ ఇల్లు గ్రామాల్లో గంధరగోళంగా తయారైంది. మెదటి జాబితాల్లో తమ పేర్లు వచ్చాయని చివరకు పట్టాలు ఇచ్చే సమయానికి తమ పేర్లు లేవని లబ్ధి దారులు ఆరోపిస్తున్నారు. పేర్లు రానివారు స్థానిక నాయకులు తమను డబ్బులు అడిగారని ఇవ్వక పోవడంతోనే తమ పేర్లను తొలగించారని బాదితులు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో చాలా మంది నిరు పేదలకు ఇల్లు రాకపోవడంతో వారు బహిరంగంగానే పార్టీని స్థానిక నాయకులపై విమర్శలు గుప్పిస్తున్నారు. ములుగు జిల్లా వ్యాప్తంగా ఎక్కడా లేని విదంగా ఒక్క మంగపేట



మండలంలోనే ఇంత పెద్ద ఎత్తున ఆరోపణలు రావడంతో మంత్రి సీతక్క స్థానిక నాయకుల వ్యవహారంపై ఆరా తీసినట్లు తెలిసింది. మంగపేట మండలం మంత్రికి ఎప్పుడూ సమస్యగానే మారుతుంది. అనేక సందర్బాల్లో మండల నాయకులను బహిరంగ సభల్లో, మంత్రిని కలిసిన సమయంలో అనేక సార్లు మందలించిన సందర్బాలు ఉన్నాయి. ప్రభుత్వం నిరు పేదలకు ఉచితంగా రూపాయలు 5లక్షలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తుంటే గ్రామాల్లో సంబరాలు చేయాల్సింది పోయి వ్యతిరేకత రావడం ఏమిటని అంటుపట్టని ప్రశ్నగా ఉండటంతో దిద్దుబాటు చర్యలు చేపట్టారు గ్రామాల్లో ఆరా తీస్తున్నారు. అనేక పత్రికల్లో కాంగ్రేస్ నాయకులపై తీవ్ర స్థాయిలో బాదితులు విరుచుకు పడుతున్నారు. స్థానిక నాయకులు ప్రభుత్వ పథకాల్లో చేతివాటం ప్రదర్శిస్తున్నారు. డబ్బులు ఇస్తేనే ఇందిరమ్మ ఇల్లు వస్తుందని గ్రామాల్లో విపరీతంగా ప్రచారం జరగడం, గ్రామాల్లో లబ్ధి దారులకు ఇళ్ళకు వెళ్ళి స్థానిక నాయకులు రహస్యంగా ఇస్తున్నారని, నాయకుల బంధువులకు, మిత్రులకు, పొలాలు, బంగ్లాలు, ధనికులకు ఇల్లు ఇచ్చారని పేదలకు ఇవ్వరా అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో కాంగ్రేస్ నాయకులపై తీవ్ర వ్యతిరేకత రావడంతో వారు సైతం డైలమాల్లో పడ్డారు. ఎక్కడిక్కడ నిలదీస్తున్నారు. పరిస్థితి విషమిస్తుందని మంత్రి సీతక్క మంగపేట మండలంపై ప్రత్యేక దృష్టి సారించి స్థానిక నాయకులను హెచ్చరించినట్లు సమాచారం. ఇకనైనా ఇందిరమ్మ ఇళ్ళ గోలకు స్వస్తి చెప్పడానికి నాయకులు చర్యలు తీసుకుంటారా లేదా అన్నది వేచిచూడాల్సి ఉంది,

# సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

*ఇనుగుర్తి ప్రభాతవార్త జూన్ 8*

మండలంలోని చిన్ననాగారం గ్రామంలో ఎమ్మెల్యే భూఖ్య మురళి నాయక్ ఆదేశాల మేరకు గ్రామ పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి సతీష్ సమక్షంలో జిల్లా నాయకులు బైరు అశోక్ గౌడ్ చేతుల మీదుగా గుండాల కావ్య 16 వేలు, గుండాల అంజలి 20 వేలు, బానోతు అనూష 14 వేల రూపాయల సీఎం సహాయనిధి



చెక్కులను ఆదివారం బాధితులకు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బైరు శ్రీనివాస్ గౌడ్, కొయ్యడి యాకాంతం, మాదగాని ఉప్పలయ్య, బొమ్మెర రమేష్, పోలోజు రంజిత్, సుధాకర్, కుమార్, గుడాల రవి, దర్గయ్య, తదితరులు పాల్గొన్నారు

# భూకబ్జాలకు పాల్పడ్డవారిపై చర్యలు తీసుకోవాలి

**-ఎమ్మెల్యే వాహనాన్ని అడ్డుకోవడంతో**

**వెనుదిరిగిన ఎమ్మెల్యే**

**-ఎల్‌హెచ్‌పిఎస్**

**జిల్లా అధ్యక్షుడు రమేష్‌నాయక్**

*మహబూబాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:*

జిల్లాకేంద్రంలో గిరిజనుల భూములను కబ్జాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం మున్సిపాలిటిలో ప్రైవేట్ స్కూల్ ప్రారంభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌ను ఆహ్వానించారు. విషయం తెలుసుకున్న గిరిజన సంఘాల నాయకులు, భూబాధిత రైతులు కలిసి స్కూల్ ప్రారంబోత్స వానికి వస్తున్న ఎమ్మెల్యేను అడ్డుకున్నారు. దీంతో ఉద్విగ్న వాతావరణం చోటుచేసుకోవడంతో పోలీసులకు గిరిజన సంఘాల నాయకులు తొపులాట జరిగింది. దీంతో ఎమ్మెల్యే ప్రైవేట్ స్కూల్‌ను ప్రారంభించకుండానే వెనుదిరిగారు. అనంతరం ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు గిరిజనుల భూములను కబ్జాచేసి ఒ ప్రైవేట్ వైద్యుడు అట్టి



స్థలంలో ప్రైవేట్ స్కూల్‌ను నిర్మించడం దారుణమన్నారు. మున్సిపాలిటి పరిధిలోని శనిగపురం శివారు వీరారం తండాకు చెందిన భూక్య శ్రీను తన కటుంబ సభ్యులకు సంబందించిన భూమి సర్వే నెంబర్లు 275, 278, 279 లలో సుమారు 30ఎకరాల భూమి ఉండగా అట్టి భూములకు ఫోర్జరీ డాక్యుమెంట్లను సృష్టించి రెవెన్యూ వ్యవస్థను తప్పుదోవ పట్టిస్తున్నాడన్నారు.

-కోర్టులో సంబందిత భూమిపై కేసు నడుస్తుండగా అట్టి భూమిపై నిర్మాణానికి ఎలా పర్మిషన్ ఇచ్చారని వారు ప్రశ్నించారు. గిరిజనుల భూములను ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్గించాడని సదరు ప్రైవేట్ వైద్యుడు ప్రమోద్‌రెడ్డి, వారి అనుచరులపై ఎస్సి, ఎస్టి అట్రాసిటి కేసులో నమోదు చేయడం జరిగిందని గుర్తుచేశారు. ఇప్పటికైనా ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ చోవర తీసుకొని గిరిజనులకు వారి భూమి వారికి ఇప్పించి తగు న్యాయం చేయాలని కోరారు.

**-జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి వివరణ:**

ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఓపెనింగ్ పర్మిషన్ ఇచ్చామని, స్కూల్ రికగ్నైజ్‌కు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదన్నారు. ఓపెనింగ్ పర్మిషన్ ఇచ్చాక ఆరు నెలల తర్వాత వారు స్కూల్ రికగ్నైజ్ కోసం ధరకాస్తు చేసుకోవాలని ఇప్పటి వరకు వారు ఎలాంటి ధరఖాస్తు చేసుకోలేదన్నారు. ధరఖాస్తు చేసుకుంటే పూర్తి విచారణ చేసి పరిశీలిస్తామన్నారు.

ఈ ఆందోళన కార్యక్రమంలో భూక్య బాలాజినాయక్, భూక్య శ్రీనునాయక్, లాల్‌సింగ్‌నాయక్, రవీందర్‌నాయక్, మల్సూర్‌నాయక్, బిక్షంనాయక్, కిరణ్‌నాయక్, సంతోష్‌నాయక్, వీరేందర్‌నాయక్, రూప్లిబాయి, శాంతి, తార, కల్పన, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.




## జోరుగా ... ఇండ్ల ముగ్గులు

*భీమదేవరపల్లి జూన్ 8 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని గ్రామాలలో జోరుగా ఇందిరమ్మ ఇండ్ల ముగ్గులను చేపట్టారు. ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదవాడి ఇండ్ల కలలను ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ప్రతి గ్రామంలోని మండల సంబంధిత అధికారుల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల ముగ్గులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాల నుండి పేదవాడి ఇండ్లకు నిరక్ష ్యం చేసిందని కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రంలోని అధికారంలోకి రాగానే పేదవాడు ఇండ్ల కల ను ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నెరవేర్చడం గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది అని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## బివిపి ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలి

*వరంగల్ కలెక్టరేట్ జూన్ 8 ప్రభాతవార్త :*

సామాజిక స్పృహ గల మేధావుల కలయికతో ఏర్పడిన భారత్ వికాస్ పరిషత్ ఆశయాలు ముందుకు తీసుకుపోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని బివిపి దక్షి ణ ప్రాంతీయ ప్రధాన కార్యదర్శి డి పురుషోత్తం శాస్త్రి అన్నారు. బీవీపీ తెలంగాణ రాష్ట్ర వర్క్ షాప్ ఆదివారం హనంకొండలోని వాగ్దేవి కళాశాల సెమినార్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పురుషోత్తం శాస్త్రి మాట్లాడుతూ, బీవీపీ ఆశయాలు లక్ష్యాలను వివరించారు. బివిపి ఓరుగల్లు శాఖ అధ్యక్షుడు డాక్టర్ సుధీర్ కుమార్ అధ్యక్షత వహించారు తొలుత జ్యోతి ప్రజ్వలన గావించిన అనంతరం, బివిపి ప్రాంత అధ్యక్షులు నాగ శేఖర్ గుప్తా సభను ప్రారంభించారు. బివిపి దక్షి ణ ప్రాంతీయ సంయుక్త కార్యదర్శి ఈడి. నాగరాజు ఆర్ఎస్ఎస్ ప్రాంతా సహకార్యవాహ మల్లికార్జున పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ ప్రాంత పరిధిలోని 25 శాకాల నుండి 100 మంది ప్రతినిధులు హాజరైన ఈ కార్యక్రమంలో, రాష్ట్ర రీజినల్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, వివి నాగేందర్, మాధవిలత, ఫణి కుమార్ తదితరులు బివిపి సభ్యుల బాధ్యతలు విధులు సంపర్క్, సేవ, సమర్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఓరుగల్లు శాఖ కార్యదర్శి శివరామకృష్ణ, కే సత్యనారాయణ, ఫైనాన్స్ కార్యదర్శి మాధవి బి వెంకటరెడ్డి, చంచలగర్వాల్, వివేకానంద ప్రసాద్, రత్న మంజుల, ఇందిరా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీవీపీ ఓరుగల్లు శాఖ గత సంవత్సరం నిర్వహించిన కార్యక్రమాలతో రూపొందించిన కీ అచీవ్మెంట్స్ అని ఆల్బమ్ ఆవిష్కరించారు.



# పేదలకు సిపిఐ డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీ

**రఘునాథపల్లి, జూన్ 8 (ప్రభాతవార్త) :** రఘునాథపల్లి మండలంలోని కంచనపల్లి గ్రామంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కొన్నేళ్లుగా నిరుపయోగంగా ఉండటంతో ఆఇండ్లను సిపిఐ పార్టీ, ఎమ్మార్పీఎస్ సంయుక్తంగా ఇల్లులేని నిరుపేదలకు సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కావటి యాదగిరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఐపార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కావటి యాదగిరి మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వహయాంలో ఇల్లులేని నిరుపేదల కొరకు 30డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించారు. కానీ గత ప్రభుత్వం ఇళ్లను పేదలకు కేటాయించక పోవడం వల్ల అందులో బర్రెలకు,ఎడ్లకు గడ్డి వాములు పెట్టి బర్ల కొట్టాలుగా తయారయ్యా యన్నారు. అయితే దీనిపై మేనెల 30వ తేదీన



తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల ఎదుట సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కంచనపల్లి గ్రామంలో పూర్తిగా ఇల్లు లేని నిరుపేదలకు సంబంధించిన జాబితాను అధికారులకు అందజేసినట్లు తెలిపారు. అయిన కూడా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్లను పంపిణీ చేయకపోవడం బాధాకరం అని అయన అన్నారు. ఇదంతా తెలిసినా కూడా అధికారులు పట్టించుకోకపోవడంతో సిపిఐపార్టీ ఆధ్వర్యంలో ఇల్లులేని పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మంచినీటి సదుపాయం, కరెంటు సరఫరా ఏర్పాటు చేయాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి కందుకూరి మల్లేశం, నాయకులు పసుల దానియేలు, గొంగళ్ల వెంకటయ్య, దైద దానియేలు, గుంగళ్ళ కస్తూరి, గుండె మహేందర్, చాగంటి అశోక్, వడ్డేపల్లి ఏసోబ్, గాదపాక ఇమ్మానియేల్, గొంగళ్ళ సీమోను, గడ్డం సందీప్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సుంచు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం విదేశీవిద్య ఉపకారవేతనాలకు ఆన్లైన్ దరఖాస్తుల ఆహ్వానం

**జనగామ టౌన్, జూన్ 8 (ప్రభాతవార్త) :** అల్పసంఖ్యాక వర్గాలవారు విదేశాలలో పైచదువుల నిమిత్తం ముఖ్యమంత్రి విదేశీవిద్యా పథకం క్రింద ఉపకార వేతనాలకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు అందించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి బి.విక్రమ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.పై చదువుల నిమిత్తం ఇతర దేశాలకు వెళ్లేవారు దీనికి అర్హులుగా పేర్కొన్నారు. ఈ పథకం కింద అర్హులైన విద్యార్థులను ఎంపిక చేసి ఉపకార వేతనాలు క్రింద ఆర్థిక సహాయం కొరకు 20లక్షలు విమాన ప్రయాణ చార్జీలు 60వేలు చెల్లించడం జరుగుతుందన్నారు. మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థిని విద్యార్థుల వయస్సు 35సంవత్సరాలకు మించరాదని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 5లక్షల లోపు ఉండాలని, ఆధార్‌కార్డుతో పాటు కమ్యూనిటీ సర్టిఫికెట్ సమర్పించాలన్నారు. దరఖాస్తు చేసుకొనుటకు వెబ్సైటును సందర్శించాలని, చివరి తేదీగా జూన్ 30గా పేర్కొన్నారు. దరఖాస్తును ఆన్లైన్లో నమోదు చేసుకుని రెండు సెట్స్ దరఖాస్తులను జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కార్యాలయంలో అందజేయాల్సిఉందిగా తెలియజేశారు. ఇతర వివరములకు 9951933034, 9059679793 లకు సంప్రదించాలన్నారు.

# పేదింటి ఆడబిడ్డ వివాహానికి పుస్తెమట్టెలు అందచేత

**బచ్చన్నపేట, జూన్ 8 (ప్రభాతవార్త):** బచ్చన్నపేట మండలం గ్రామానికి చెందిన కే.శే. బోమ్మెల్లా బాలనర్సయ్య-లక్ష్మీ కుమార్తె భవానీ వివాహానికి వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డిలు పుస్తె మట్టెలను వాస్విక్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఆముదాల భూపాల్ రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ పేదింటి కూతురి వివాహానికి వారి ఆర్థిక పరిస్థితులను వారి సన్నిహితుల ద్వారా



తెలుసుకొని వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్, వైస్ చైర్మన్ వారికి పుస్తె మట్టలను కానుకగా మండలంలోని వారిఇంటి వద్దకు వెళ్ళి పెళ్లి పందిరిలో కుటుంబ సభ్యుల సమక్షంలో కానుకగా ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సహాయం అడగగానే వెంటనే స్పందించి పుస్తే మట్టెలు అందించి సహకారం అందించినందుకు ఎంతో సంతోషాన్ని వ్యక్తంచేస్తూ ఫౌండేషన్ సభ్యులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

# అధిక సంఖ్యలో స్వాతి నక్షత్రాన గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు

**స్వామివారిని దర్శించుకున్న లక్ష మంది భక్తులు**

యాదగిరిగుట్ట జూన్ 8 (ప్రభాతవార్త):ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో శ్రీ స్వామి వారి జన్మ నక్షత్రము స్వాతి



సందర్భంగా అష్టోత్తర శత ఘట అభిషేకం నిర్వహించిన ఆలయ అర్చకులు.స్వాతి నక్షత్రం పురస్కరించుకొని గిరి ప్రదక్షిణ లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారి సతీమణి గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు.ముందుగా స్వామివారి కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ లో పాల్గొని



అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలకగా దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం



చేశారు. ఆలయ అధికారులు స్వామి ప్రసాదాన్ని అందజేశారు. స్వామివారి గిరి ప్రదక్షణ లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..ఆదివారం సెలవు దినం కావడంతో యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి భక్తులు



పోటెత్తారు లక్ష్మీ పుష్కరిణి సత్యనారాయణ స్వామి వ్రత మండపాలు కళ్యాణ కట్ట ప్రాంతాలు భక్తులతో నిండిపోయాయి స్వామివారిని దర్శించుకునే భక్తులకు సర్వదర్శ నానికి సుమారు మూడు గంటల సమయం ప్రత్యేక దర్శనానికి గంటన్నర సమయం పట్టింది రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా



జనగామ వార్త

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**రఘునాథపల్లి, జూన్ 8 (ప్రభాతవార్త):** రఘునాథపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. ఆ పాఠశాలలో 1986-87 విద్యా సంవత్సరం వరకు పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు అంతా సమ్మేళనంలో పాల్గొని బాల్యం నాటి జ్ఞాపకాలను, కష్ట సుఖాలను పంచుకున్నారు. అకాల మరణం చెందిన సహచర స్నేహితులకు నివాళులర్పించారు. వారికి విద్యాబోధన చేసిన నాటి గురువులను ఘనంగా సత్కరించారు. సహపంక్తి భోజనాలుచేసి మళ్లీ కలుద్దాం అంటూ వీడ్కోలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో సమ్మేళన ప్రతినిధులు లింగంపల్లి సురేందర్, కరిమి కొండ భాస్కర్, నాగేష్, పేర్ని వీరస్వామి, మరికుకల బాలరాజు, పెంతల ఎల్లారెడ్డి, పన్నాల వెంకటరెడ్డి, గండె రవీందర్, శ్రావణ్, గువ్వా జైహింద్ తదితరులు పాల్గొన్నారు.

## పక్కాగృహాలు నిర్మించిన ఘనత కాంగ్రెస్‌దే



**రఘునాథపల్లి, జూన్ 8 (ప్రభాతవార్త) :** ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు పక్కా గృహాలు నిర్మించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆదివారం రఘునాథపల్లి మండలంలోని వెల్డి గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారు పెదగోని సునీత ఇంటి నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మల్కాపురం లక్ష్మణ్, చెంచు రమేష్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు రాసమల్ల యాదగిరి, గోనె సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ శిక్షణ కొరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

**జనగామ టౌన్, జూన్ 8 (ప్రభాతవార్త) :** ఐటీఐ 2025-26, 27 మొదటి విడత ప్రవేశానికి గాను దరఖాస్తు చేసుకోవాలని యాద్రాద్రి భువనగిరి జిల్లా లోని ఆలేరు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ బి.హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో వెబ్సైట్లో ఆన్లైన్లో అప్లోడ్ చేసుకోవాలన్నారు. అడ్మిషన్లు ఆన్లైన్ పద్ధతిన జరుపబడతాయని తెలియజేశారు. దరఖాస్తులు చేసుకొనుటకు చివరి తేదీ జూన్ 21గా పేర్కొన్నారు. ఇతర వివరములకు 9866843920ను సంప్రదించాలన్నారు.

## వాసాలమర్రిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే

**తుర్కపల్లి ,జూన్ 8 (ప్రభాతవార్త)** వాసాలమర్రి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల రీ సర్వేను ఆదివారం నిర్వహించారు.దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ హౌసింగ్ పిడి విజయ్ సింగ్, హౌసింగ్ డిజి శ్రీరాములు ఎంపీడీవో వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ స్వర్ణ, కార్యదర్శులు మధు, ధార మహేందర్, నాగరాజు ,చంద్రమౌళి, సాయికుమార్, వెంకటేష్, సందీప్ రెడ్డి ,అల్తాఫ్ ,ముజీబ్, జ్యోతి, సుప్రజ, రోజా, కొండయ్య, బాలరాజు, సురేష్, నవీన్, పాల్గొన్నారు

# పేదింటోడి సొంతింటి కళ నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**-దశాబ్ద కాలం తర్వాత పేదోడి సొంతింటి నిర్మాణం**

**-అర్హులందరికి దశల వారిగా ఇందిరమ్మ ఇళ్లను ఇస్తాం**

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



నర్సంపేట, జూన్ 8, ప్రభాతవార్త

పేదింటోడి సొంతింటి కళ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ద్వారానే నెరవేరుతుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట మున్సిపాలిటి పరిధిలోని 3, 6, 7, 17, 19, 22, 24 వార్డులతో పాటు పలు వార్డుల్లో ఆదివారం నాడు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇండ్లకు ఎమ్మెల్యే భూమిపూజ చేసి ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ధ కాలం తర్వాత నివాసం లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణి చేయడం, ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టడం హర్షనీయమని ఆయన కొనియాడారు. పేదింటోడి సొంతింటి కళ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యం అవుతుందని గత ప్రభుత్వ పాలకుల నిర్వాకం వల్ల ధనిక రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని, 5లక్షల రూపాయలతో నిరుపేదల సొంతింటి కళ నెరవేర్చే ఏకైక లక్ష్యం ఇందిరమ్మ ఇండ్ల పథకమని ఆయన తెలిపారు. గత పది సంవత్సరాల పాలనలో బిఆర్ఎస్ కుటుంబ పార్టీ పేదోడి ఇంటి కళను నెరవేర్చలేక నిర్వీర్యం అయిందన్నారు. గత పాలకులు నియోజకవర్గంలో ఒక్క డబుల్‌బెడ్‌రూమ్ కూడా నిర్మించలేక పోయారన్నారు. నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇప్పిస్తామని చెప్పి మోసపూరిత మాటలతో ప్రజలను మోసం చేశారని తప్పుడు ప్రచారాలతో నేడు ప్రజలను మభ్యపెట్టాలని బిఆర్ఎస్ నాయకులు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ విష్వర్ధన్‌రెడ్డి, టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మాజీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాం, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, గంధం నరేందర్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధూకర్, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ పద్మాబాయి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి మోటం రవికుమార్, నాడెం నాగేశ్వర్లు, బీరం భరత్‌రెడ్డి, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోని కీర్తన, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మేరుగు సాంబయ్య, ఓబీసీ పట్టణ అధ్యక్షులు పోతరాజబోయిన చంద్రమౌళి, 24వ వార్డు అధ్యక్షులు కోల చరణ్‌గౌడ్, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి జన్ను మురళీ, మాజీ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనె పద్మ, 16వ వార్డు ఇంచార్జి బాణాల శ్రీనివాస్, 17వ వార్డు అధ్యక్షులు అప్పాల శ్రీకాంత్, ఎడ్ల ప్రతాప్‌రెడ్డి, కోల వెంకటేశ్వర్లు, 7వ వార్డు మోతె సంపత్‌రెడ్డి, దండెం రతన్‌కుమార్, ఎన్ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షులు ఉత్తమ్, భీరం భాస్కర్‌రెడ్డి, మంచినీళ్ల నాగరాజు, ఆంగోతు బాలు, సంగెపు తేజ, మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం

**-నర్సంపేట**

**ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



దుగ్గొండి, జూన్ 8, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు వారం లాంటిదని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ ఇండ్ల గృహాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అండగా నిలుస్తారన్నారు. అర్హులైన పేదలకు గృహాలను అందేవిధంగా చేస్తామన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త నిరంతరం పాటుపడాలన్నారు. ఆరు గ్యారంటీ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరు కిరణ్‌రెడ్డి, నాయకులు హింగోలి రాజేశ్వర్‌రావు, హింగ్యె రామారావు, దంజ్యానాయక్, పొదిల నరేష్, రాజేష్, డ్యాగం శివాజి, కూరతోట సురేష్, పొగాకు వెంకటేశ్వర్లు, శ్రీధర్, దేవేందర్, బాదావత్ రాజు, మాదాసి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



నర్సంపేట, జూన్ 8, ప్రభాతవార్త

ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నర్సంపేట టిజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలోని టిజెఎస్ కార్యాలయంలో తెలంగాణ జనసమితి పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు షేక్ జావిద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 1200 మంది విద్యార్థులు అమరులైన ఉద్యమకారులు ప్రాణాలకు లెక్కచేయకుండా తెగించి కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న ఉద్యమ పార్టీ అని చెప్పుకున్నటువంటి టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు రెండుసార్లు ప్రభుత్వాన్ని అప్పజెప్పడం జరిగిందని, ప్రభుత్వాన్ని ఏలినటువంటి టిఆర్ఎస్ ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వకపోవడం, ప్రొఫేసర్ కోదండరాం నాయకత్వంలో జరిగినటువంటి ఉద్యమాన్ని కేసిఆర్ హైజాక్ చేస్తున్న విషయం తెలంగాణ ప్రజలకు తెలిసింది. తెలంగాణ ఉద్యమకారులను నిరుత్సాహ చెంది మూడవ సారి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్యమకారులను ఆదుకుంటామని 250 గజాల ఇంటి స్థలం, 25వేల పెన్షన్ ఉచిత సంక్షేమ పథకాలతో కూడినటువంటి గుర్తింపు కార్డు, ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తానని ఎన్నికలలో హామి ఇవ్వడం జరిగింది. కానీ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న సందర్భంలో ఇప్పిటి వరకు ఉద్యమకారుల గుర్తించి ఆలోచించకపోవడం విచారకరం కావున వెంటనే తెలంగాణ ప్రభుత్వం స్పందించి ఎన్నికల్లో ఇచ్చిన ఉద్యమకారుల హామీలు నెరవేర్చి ప్రణాళిక రూపకల్పన చేయాలని లేని పక్షంలో టిజెఎస్ పార్టీ తరుపు ఉద్యమకారులను ఏకం చేసి భవిష్యత్ కార్యాచరణ కార్యక్రమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు షేక్ జావిద్, రాష్ట్ర నాయకులు గుంటి రామచందర్, బోనగాని రవీందర్, మహబూబ్ అలీ, ఎలిషాల రాజేష్, సాయికుమార్, గుంటి సంజీవ, మహ్మద్ సందాని, వేముల రవి, మాడిశెట్టి శివకుమార్, ఎర్రబోయిన రాజశేఖర్, మహిళా ఉద్యమనాయకురాలు, గుడి అరుణ, రామచందర్, మాటేటి రజిత, షేక్ యాస్మిన్, ఆకారపు సరోజన తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## అక్కల్‌చెడలో పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన

చెన్నారావుపేట, జూన్ 8, ప్రభాతవార్త



మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన ఆదివారం చేపట్టారు. ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లి వేడుకలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఇందులో భాగంగానే స్థానిక రాళ్లకుంట కట్టపై నూతనంగా నిర్మించిన గుడిలో పెద్దమ్మతల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ముందుగా ముదిరాజ్ కులస్తులు, బంధుమిత్రులతో తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. వేదపండితుల ఆధ్వర్యంలో హోమ పూజ నిర్వహించారు. ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిళి రాష్ట్ర నాయకులు శానబోయిన రాజ్‌కుమార్, నూనె నర్సయ్య, మండల అధ్యక్షుడు హంస విజయరామరాజు, పొన్నం రమేష్, మత్స్యపారిశ్రామిక సంఘం అధ్యక్షులు చింతకాయల నరేందర్‌లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల పెద్దలు ముత్యం యాకయ్య, పెద్దమ్మల రాజేందర్, ముత్యం వీరస్వామి, ముగ్ధుంపురం మత్స్యపారిశ్రామిక సంఘం అధ్యక్షుడు బోనగిరి స్వామి, విగ్రహ దాత మాజీ సర్పంచ్ తూటి శ్రీనివాస్, తూటి పావని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికి దశల వారిగా ఇందిరమ్మ ఇండ్లు

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

చెన్నారావుపేట, జూన్ 8, ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం హయంలోనే అర్హులందరికి దశల వారిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేస్తామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ మేరకు చెన్నారావుపేట మండల కేంద్రంతో పాటు అక్కల్‌చెడ గ్రామ శివారు కట్టయ్యపల్లిలో ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ చేపట్టారు. ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్ల మంజూరిని పట్టించుకోలేదన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇల్లు మంజూరి కాలేదని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకూడదన్నారు. సాధ్యమైనంత వరకు అర్హులైన వారందరికి అందిస్తామన్నారు. కాగా మండలంలోని కోనాపురం, మాధవనగర్ తదితర గ్రామాల్లో సైతం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టారు. ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్‌తో పాటు నియోజకవర్గ మండల స్థాయి, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నాచినపల్లి హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

దుగ్గొండి, జూన్ 8, ప్రభాతవార్త



ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్ల క్రింద కలుసుకున్న వేళ మండలంలోని నాచినపల్లి హైస్కూల్‌లో 1992-93 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన 125మంది పూర్వ విద్యార్థులు ఆదివారం సమ్మేళనం నిర్వహించారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, సదానందం, దేవకర్నలను బోకేలు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. 32 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఆప్యాయంగా పలకరించుకొని చదువునేర్చుకున్న తరగతి గదులను తిరిగి ఒకసారి గతంలో జరిగిన వాటిని నెమరు వేసుకున్నారు. విద్యార్థులు వివిధ స్థాయిలో స్థిరపడ్డారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెండ్యాల రాజు, మేర్గు శ్రీనివాస్‌రెడ్డి, అంద్రు రత్నాకర్‌రెడ్డి, బొమ్మినేని సంధ్యారాణి, జెట్టబోయిన సురేష్, నరేందర్, అమ్మ మల్లయ్య, లింగమూర్తి రమేష్, శ్రీనివాస్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి పోతరాజు బాబు సస్పెండ్

నర్సంపేట, జూన్ 8, ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ నుండి రెండవ వార్డు(కమలాపురం) అధ్యక్షుడు పోతరాజు బాబు సస్పెండ్ అయినట్లు పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ ఒక ప్రకటణలో పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాలతో పట్టణ కమిటీ నిర్ణయం మేరకు నర్సంపేట మున్సిపాలిటి పరిధిలోని రెండవ వార్డు అధ్యక్షుడు పోతరాజు బాబు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందు బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్‌కు గురైనట్లు వారు తెలిపారు.

## దుగ్గొండి ఎస్ఐగా రావుల రణదీర్ బాధ్యతల స్వీకరణ

దుగ్గొండి, జూన్ 8, ప్రభాతవార్త




దుగ్గొండి ఎస్ఐగా రావుల రణదీర్ బాధ్యతలు ఆదివారం స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు బదిలిపై వెళ్లాడన్నారు. వరంగల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించి దుగ్గొండి ఎస్ఐగా బాధ్యతలపై వచ్చారన్నారు. దుగ్గొండి మండలంలో శాంతి భద్రతల కోసం నిరంతరం పాటుపడుతామన్నారు.

## బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

కాటారం, జూన్ 8, ప్రభాతవార్త

మంథని మజీ ఎమ్మెల్యే పుట్ట మధు కాటారం మండలంలోని గంగారాం గ్రామంలో చిట్యాల దుర్గయ్య అనారోగ్యం తో మరణించగా, మారాపాక మధునమ్మ, మరియు నీలాల బాలయ్య కారు యాక్సిడెంట్ లో మరణించగ వారి కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించారు. వారితో పాటు బిఆర్ ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, బిఆర్ ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు రామిల్ల కిరణ్, వూర వెంకటేశ్వరరావు, ఉప్పు సంతోష్, కొండపర్తి రమేష్, గాజుల విక్రమ్ కుమార్, చిట్యాల సమ్మయ్య, తదితరులు ఉన్నారు.



## క్యాబినెట్‌మంత్రి అట్లూరిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎడ్ల శ్రీరాంయాదవ్

గార్ల, జూన్8 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ధర్మపురి శాసనసభ్యులు అట్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను ఆదివారం ఆయన సొంతనివాసంలో కాంగ్రెస్‌పార్టి సీనియర్ నాయకులు, పిసిసి సభ్యులు ఎడ్ల శ్రీరాంయాదవ్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా రాష్ట్రమంత్రి అట్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు పుష్పగుచ్చాలు అందించి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎడ్ల శ్రీరాంయాదవ్ మాట్లాడుతు కాంగ్రెస్‌పార్టిని నమ్ముకొని ఓటమిని విజయాలుగా స్వీకరిస్తు పార్టిని నియోజకవర్గంలో ప్రజలతో మమేకమై ధర్మపురి శాసనసభ్యులుగా గెలిచి రాష్ట్రమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం కాంగ్రెస్‌పార్టి నిబద్దతకు నిదర్శమన్నారు. రాహుల్‌గాంధి, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, రాష్ట్రముక్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్రకాంగ్రెస్‌పార్టి అద్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ ఆద్వర్యంలో దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తు రాష్ట్రమంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయడం కాంగ్రెస్‌పార్టికి నిదర్శమన్నారు. ఎన్ఎస్‌యుఐ నుండి మాతో కాంగ్రెస్‌పార్టిలో కలిసి పనిచేస్తున్న మాసోదరుడు అట్లూరి లక్ష్మణ్‌కు మంత్రి పదవి వరించడం పార్టిని నమ్ముకుని ఉంటే ఏనాటికైనా సదవకాశాలు దక్కుతాయని అనడానికి నిదర్శమని ఆయన అన్నారు.

## మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే కోరంకనకయ్య

గార్ల, జూన్8 ప్రభాతవార్త:



ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, పార్టి నాయకులతో కలిసి మండలంలో ఆదివారం విస్తృతంగా పర్యటించారు. తొలుత మండలంలో మున్నేరు ప్రతిపాధిత స్థలాన్ని సందర్శించి ప్రాజెక్టు నిర్మాణ సాద్యసాద్యాలపై ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. అనంతరం స్వాతంత్ర్యసమర యోదులు, తెలంగాణ సాయుధ పోరాట యోదులు, సిపిఐ పార్టి సీనియర్ నాయకులు తోడేటి కొమరయ్య శత జన్మదిన వేడుకల్లో పాల్గొని శాలువాలతో ఘనంగా సన్మానించారు. స్థానిక కృష్ణతార ఫంక్షన్‌హాల్‌లో జరిగిన యువజన కాంగ్రెస్ నాయకులు బాబులాల్ అరుణతో వివాహ కార్యక్రమం, మర్రిగూడెం జరిగిన మాళోత్ అశోక్ సోనియా వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, తంబూరి దయాకర్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, మాజీ జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, మాజీ ఎంపిపి మాళోత్ వెంకట్‌లాల్, మండల యూత్‌కాంగ్రెస్ పార్టి అద్యక్షులు అందనాల రాజీవ్, ఏఎంసి మాజిచైర్మన్ భూక్య నాగేశ్వరావు, జిల్లానాయకులు గుండా వెంకటరెడ్డి, గంగావత్ రాంసింగ్, మాన్‌సింగ్, పాల్త్యి కిషన్, కట్టా శ్రీనివాస్, జాస్తి సత్యనారాయణ, సాగర్‌బాబు, లింగాల నాగేశ్వరావు, కోలకుమార్ గౌడ్, మీరాపటాన్, బాదావత్ రవి, ఎద్దులక్ష్మణ్, గుగులోత్ శ్రీను, అశోక్, హథిరాంనాయక్, బాజీ, టిపిసిసి సోషల్‌మీడియా మండల కోఆర్డినేటర్ గుడిచుట్టు నవీన్‌యాదవ్, పిల్లలమర్రి వీరస్వామి, కార్యకర్తలు, ఇరిగేషన్ డిఈ రమేష్‌రెడ్డి, ఏఈ వంశీ, తదితరులు ఆయా కార్యక్రమాలలో ఆయన వెంట ఉన్నారు.




## అపూర్వం పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చిట్యాల, జూన్ 8 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2003!!2004 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. రెండు దశాబ్దాల అనంతరం పూర్వ విద్యార్థులు కలసి నిర్వహించిన సమ్మేళనం ఆధ్యాంతం ఆకట్టుకుంది. ఒకరినొకరు పలకరించుకుంటూ జీవిత సత్యాలను నెమరు వేసుకొని ఆనందంతో పాల్గొన్నారు. పూర్వ విద్యార్థుల అనుభవాలను చెబుతూ నిర్వహించిన సమ్మెలను అపూర్వంగా జరిగింది. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు టూ టీచర్ల రాజేందర్, పెరుమాండ్ల రాజు, నాగపురి వెంకటేష్ గౌడ్, కట్కూరి రాజు, భవాని, సంధ్యారాణి, అరుణ, కవిత, సుదిష్ణ, మిత్ర బృందం పాల్గొన్నారు.

## బిజెపి పార్టీలో పలువురి చేరిక

నల్లబెల్లి, జూన్ 8, ప్రభాతవార్త



నల్లబెల్లి మండలం కొండైలుపల్లి గ్రామానికి చెందిన అనుముల మహేందర్‌రెడ్డి, అనుముల హరీష్‌రెడ్డి, దస్తగిరిపల్లి గ్రామానికి చెందిన బాబు, ప్రశాంత్ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్‌గౌడ్ అధ్యక్షతన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణాప్రతాప్‌రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన బిజెపి పార్టీ సిద్దంగా ఉందన్నారు. గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు వివరించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండైలుపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు కొనుకటి సుధాకర్‌రెడ్డి, దస్తగిరిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు గుంపుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

దుగ్గొండి, జూన్ 8, ప్రభాతవార్త



బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్‌కే. అహ్మద్, శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం దుగ్గొండి హైస్కూల్ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ప్రతి ఇంటికి వెళ్లి పాఠశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య, రవాణా సౌకర్యం, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం ప్రభుత్వం అందిస్తుందన్నారు. సర్కారు పాఠశాలలో నాణ్యమైన విద్య అందేవిధంగా చేస్తామన్నారు. విద్యార్థులకు తరగతి గదిలో డిజిటల్ తరగతుల్లో ఉపాధ్యాయులు బోధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుశీల, సరిత, శ్రీనివాస్, తల్లిదండ్రులు వెంకటేశ్వర్లు, లింగమూర్తి, సతీష్, మానస తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**»సిరి పిల్లల ఆసుపత్రి అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**

**» డాక్టర్ చిలుక చైతన్య**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

సీజనల్ వ్యాధులు సంక్రమిస్తున్న తరుణంలో పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహిం చాలని సిరి పిల్లల ఆసుపత్రి వైద్యులు డాక్టర్ చిలుక చైతన్య అన్నారు. మండలంలోని బండలింగాపూర్ గ్రామంలో



ఆదివారం సిరి పిల్లల ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ చిలుక చైతన్య సుమారు 100 మంది పిల్లలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్ చిలుక చైతన్య మాట్లాడుతూ.. నేడు మనం తీసుకునే ఆహారం, వాతావరణంలో వస్తున్న మార్పులు,ఇతర కాలుష్యాల వల్ల ప్రతి ఒక్కరు అనారోగ్యాల బారిన పడుతున్నారని,ఇలాంటి పరిస్థితిలో ఆరోగ్యం పట్ల నిర్లక్షం వద్దని సూచించారు.ప్రతిఒక్కరూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకొని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలన్నారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన డాక్టర్ చిలుక చైతన్యను బండలింగాపూర్ గ్రామస్థులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గండి హనుమాన్ చైర్మన్ రామనుజం,మాజీ సర్పంచ్ జంగా గంగస్వామి,మాజీ ఉప సర్పంచ్ జంగిటి రాజేందర్,విడిసి చైర్మన్ చెప్పాల రాజం,వెల్లుల్ల మాజీ సర్పంచ్ గూడూరు రజిని తిరుపతి,అంగరి గంగాధర్, క్యాషియర్ బాస నరేందర్, నాయకులు పడకండి జనార్ధన్, అల్లే అంగరి శంకర్, సత్యనారాయణ,పడాల కిషన్, సోన్నాయిల శేఖర్,జంగిటి రమేష్, ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యం లో ప్రతిభ పురస్కారాలు

మెట్ పల్లి టౌన్,ప్రభాతవార్త:



పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు రాంబాబు ఆధ్వర్యంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభ పురస్కార అవార్డులు ఆదివారం అంద జేశారు. ఈ సందర్భంగా 2024 -25 విద్యా సంవత్స రానికి గాను 10 వ తరగతి ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్స రంలో ఉత్తమ ఫలి తాలు సాధించిన 36మంది విద్యార్థుల ను మెడల్ శాలువా మొమెంటో మరియు ప్రశంస పత్రాలు మరియు వేద పండితుల ద్వారా విద్యార్థులకు ఆశీర్వచనాలు అందజేశారు. ఈకార్య క్రమంలో జగిత్యాల్ జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు లింబాద్రి ,పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు, గౌరవ అధ్యక్షుడు కోట సుమన్ ,ప్రధాన కార్యదర్శి ఎలిమి రవి ,కోశాధికారి దొంతుల లక్ష్మి నారాయణ సంయుక్త కార్య దర్శి కొత్త నవీన్, దేవాలయం అధ్యక్షుడు చాడ సురేష్,గార్డెన్ అధ్యక్షుడు కోట కిరణ్ ,యువజన సంఘం సేవాదళ్ అధ్యక్షులు దొంతుల సంతోష్ కేదార్, చింత లవకుమార్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్లూరి నవీన్, జిల్లా నాయకులు చాడ చందు, సామ అమర్ ,కట్కం శంకర్, భాషెట్టి హరీష్,అవోప అధ్యక్షుడు బండారి శివ గంప శ్రీనివాస్ చిటిమెళ్ళి శ్రీనివాస్, ఆర్య వైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరి కి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర కేబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.వారిలో గొల్లపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, మాజీ సర్పంచులు చిర్ర గంగాధర్, రేవెళ్ళ సత్యనారాయణ గౌడ్, సరసాని తిరుపతి రెడ్డి, పురంశెట్టి వెంకటేశం, రెవెల్ల లింగయ్య ,మాజీ ఎంపీటీసీ సభ్యులు దాసరి తిరుపతి గౌడ్, నాయకులు కాసారపు ప్రవీణ్ గౌడ్ ,పట్టణ అధ్యక్షులు నేరెళ్ళ మహేష్ ,తడగొండ విజయ్, చిర్ర దిలీప్ , బొమ్మెన కుమార్, రాపెల్లి గంగన్న,తాడూరి సత్యనారాయణ, చాడ సత్తయ్య,రంగు శ్రీను,నల్ల రాంరెడ్డి, రాజేష్ తదితరులు ఉన్నారు.లక్ష్మణ్ కుమార్ కు మంత్రిగా అవకాశం రావటం ప్రమాణ స్వీకారం చేయటంతో మండల కేంద్రం తో పాటు మండలంలోని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సంబరాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుంజపడుగు మాజి ఉపసర్పంచ్ కస్తూరి హరికిరణ్,నాయకులు పాల్గొన్నారు

## తెదేపా నాయకుడికి పరామర్శ

గొల్లపల్లి-ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి మండలం ఇబ్రాజ్ పల్లి గ్రామానికి చెందిన కంటేస్టెడ్ జెడ్పీటీసీ కందుకూరి తిరుపతి అనారోగ్యంతో బాధపడుతుండగా పార్టీ నాయకులు పరామర్శించారు.గత కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదం లో గాయపడి కాలు విరుగగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గర్వాందుల రవి గౌడ్,బి సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓరుగంటి భార్గవ రాం , రాష్ట్ర నాయకులు డా.బత్తుల ప్రదీప్,సాన స్వామి, నాయకులు,కొత్తూరి నరేష్ తదితరులు పరామర్శించారు ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని సూచించారు.

## మంత్రి అడ్లూరిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు



ఎండపల్లి,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా మినిస్టర్ క్వార్టర్స్ లో మంత్రి అడ్లూరి నీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలెందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో మద్దుల గోపాల్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుండేటి గోపిక జితేందర్ రెడ్డి,వైస్ ఛైర్మన్ గోళ్ళ తిరుపతి,రాంరెడ్డి,జగదీశ్వర్ రెడ్డి,మురళి మండల నాయకులు పాల్గొన్నారు..

## రేషన్ బియ్యం సద్వినియోగం చేసుకోవాలి

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

మండల, పట్టణ,పరిధిలోని రేషన్ కార్డు లబ్ధిదారులు చౌక ధరల దుకాణాల ద్వారా సరఫరా అయ్యే బియ్యం సమ యానుసారంగా సద్విని యోగం చేసుకోవాలని మెటు పల్లి తహసీల్దార్ శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మా ట్లాడుతూ..చౌక ధరల దుకాణాల(రేషన్ షాప్)ద్వారా రేషన్ బియ్యం జూన్ 30వరకు పంపిణీ చేయబడునని, ప్రజలు సకాలంలో రేషన్ బియ్యం తీసుకోవాలని, ఈవిష యమై ప్రజలందరు సహకరించాలని కోరారు.



# నిరుపేద ప్రజలకు సొంత ఇంటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**రూరల్ కాంగ్రెస్ అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్**

**వేములవాడ రూరల్ మండలం నూకలమర్రిలో**

**ఇందిరమ్మ ఇంటి భూమి పూజ కార్యక్రమం**



వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద ప్రజలకు కూడు, గూడు ఇబ్బంది లేకుండా చేయడమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష యమని వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్ అన్నారు. వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళకు భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా వకుళాభరణం శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులు వేగంగా నిర్మించుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందుతుందని,ప్రభుత్వం అందించే సహాయం గురించి అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటి చేయాల్సిన అవసరం లేదని, ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వ నిధులు విడుదల చేస్తుందని ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని అన్నారు. ఇల్లు మంజూరు చేయించిన వేములవాడ ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు, నూకలమర్రి ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలకుర్తి పరశురాములు, యూత్ కాంగ్రెస్ రూరల్ అధ్యక్షులు రోమాల ప్రవీణ్ కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పొత్తూరి నరసయ్య, రాజ్ నాయక్, పొట్ల మధు కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రాజన్న కోడెల మృతికి ప్రభుత్వం,అధికారుల నిరక్ష్యమే కారణం

**» చల్మెడ లక్ష్మీనరసింహారావు**

**»వేములవాడ తిప్పాపూర్‌లోని**

**రాజన్న గోశాలను పరిశీలించిన బి ఆర్ఎస్ నాయకులు**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:





వేములవాడ రాజన్న ఆలయ గోశాలలో కోడెల మృతికి ప్రభుత్వము అధికారుల నిరక్ష య్మే కారణమని వేములవాడ నియోజకవర్గ బి ఆర్ ఎస్ ఇంచార్జ్ చెలిమెడ లక్ష్మీ మనరసింహారావు అన్నారువేములవాడ రాజన్న గోశాలలో కోడేలు మృత్యువాత పడుతున్న నేపథ్యంలో గోశాల ను బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి ఆదివారం పరిశీలించారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కోడెల మరణానికి ప్రధాన కారణం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖనే కారణమని ఆమె సిఫారస్ లెటర్ ద్వారా గతంలో రాంబాబు అనే వ్యక్తి 60కి పైగా కోడెలను తీసుకువెళ్లి కబేలాలకు తరలించినట్లు ఆరోపణలు రావడంతో కోడెల పంపిణీ నీ అధికారులు నిలిపివేశారని అన్నారు మంత్రి చేసిన నిర్వాకం వల్ల డిసెంబర్ 1నుండి కోడెల పంపిణీ ఆపితే 500 ఉండాల్సిన స్థానంలో 1300కు చేరిన మాట వాస్తవం కదా అని ప్రశ్నించారుస్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అవగాహన లేకుండా కోడేలన్నీ లంపి స్కిన్ వచ్చి చనిపోతున్నాయని అంటున్నారని ,కానీ వెటర్నరీ డాక్టర్లు మాత్రం సరైన పోషక ఆహారం అందక చనిపోతున్నాయని అంటున్నారనిఇలా సరైన పోషణ లేక కోడెలు చనిపోవడం చాలా బాధాకరమని అన్నారు.రోజుకు 10 టన్నుల పశుగ్రాసం వస్తుందని అంటున్నారు కానీ రెండు టన్నులు కూడా గోశాలకు రావడం లేదనీ, మిగిలిన గడ్డి ఎవరు మేస్తున్నారనీ,నెలకు 5లక్షల రూపాయలు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయనీ ప్రశ్నించారుజూన్15 నుండి ఆలయాన్ని మూసి వేస్తామని ప్రకటించి భక్తులను ఆగం చేస్తున్నారని,దీని ద్వారా రాజన్న సన్నిధికి నిత్యం వేలాదిమంది భక్తులు వస్తుండగా కనీసం వారికి సరియైన వసతి సౌకర్యాలు కల్పించడం లేదనీ ఆరోపించారు. ఇప్పటికైనా సరైన ప్లానింగ్ తో ఆలయ అభివృద్ధి చేయాలని, గోశాలలో అన్ని వసతులు ఏర్పాటు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, పొలాస నరేందర్, రామతీర్థపు రాజు, నిమ్మశెట్టి విజయ్ ,గోస్కుల రవి, నరాల శేఖర్,ముద్రకోలా వెంకటేశం, వాసాల శ్రీనివాస్, వెంగళ శ్రీకాంత్, పోతు అనిల్ తదితరులు పాల్గొన్నారు

## లోక్ అదాలత్‌ను
# సద్వినియోగం చేసుకోవాలి

**»చందుర్తి ఎస్ఐ రమేష్**

చందుర్తి జూన్ 8 ప్రభాతవార్త:



రాజిమార్గమే రాజమార్గం అని, ఈనెల 9వ తేదీ నుండి 14వ తేదీన జరగనున్న లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని చందుర్తి ఎస్సై జిల్లెల రమేష్ అన్నారు. శనివారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్ లో మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ కక్షదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో గతంలో ఉన్న కేసుల రాజి కోసం జూన్ 9వ తేదీ నుండి 14వ తేదీ వరకు నిర్వహించబడుతున్న జాతీయ లోక్ ఆదాలత్ నేపథ్యంలో పెండింగ్లో ఉన్న కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చని లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు,సమస్యలను శాంతి యుతంగా పరిష్కరించుకునేల పోలీసులు మీకు సహకరిస్తారని తెలిపారు. కేసులను ఎత్తివేయ డానికి జాతీయ లోక్ అదాలత్ న్యాయ విభాగాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష యంగా తీసుకొచ్చిన గొప్ప అవకాశం మీ యొక్క విలువైన సమయం, డబ్బు ఆదా చేసుకుని వీలుందని, సమాజంలో శాంతి పరిరక్షణకు ఇది మార్గదర్శకత్వం అని పేర్కొన్నారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై రమేష్ పిలుపునిచ్చారు.

# రాజీ మార్గమే రాజా మార్గం

**పసర ఎస్ ఐ ఏ. కమలాకర్**

గోవిందరావుపేట ప్రభాతవార్త:

రాజీమార్గం రాజా మార్గమని, కక్షలు కార్పణ్యాలతో ఏమి సాధించలేమని,రాజీపడితే ఇద్దరు గెలిచినట్టేనని ఈ నెల 14 వరకు జరిగే లోక్ అదాలత్ ద్వారా ఇరువర్గాల కక్షి దారులు అంగీకారంతో సత్వర పరిష్కారం పొందవచ్చు అని,పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్ అన్నారు.ఈనెల సోమవారం 09.06.2025 నుండి 14.06.2025 శనివారం వరకు లోక్ అదాలత్ జరుగుతుంది. కావున, జాతీయ లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని గోవిందరావు పేట మండల ప్రజానీకానికి సూచించారు.

# తొర్రూరు వార్త

## నేడు ప్రజావాణి రద్దు: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

*వరంగల్ కలెక్టరేట్ జూన్ 8 ప్రభాత వార్త :*



వరంగల్ జిల్లా కలెక్టరేట్లో సోమవారం (09.06.2025) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కలెక్టరేట్ కు రావద్దని కలెక్టర్ కోరారు.

## క్యాబినెట్లో అన్ని వర్గాలను గుర్తించిన కాంగ్రెస్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్

*నర్సింహులపేట,జూన్08... ప్రభాతవార్త*



అట్టడుగు వర్గాల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని పంతడపల స్టేజీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్వాల యాకన్న తల్లి దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సామాజిక వర్గాలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని మంత్రివర్గ విస్తరణలో బడుగు,బలహీన దళిత,గిరిజన వర్గాలకు ప్రాధాన్యం కల్పించడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ ఏర్పాటులో ముఖ్య భూమిక పోషించిన వారికి పెద్ద పీట వేయడం సంతోషకరమన్నారు.భవిష్యత్ తరాలకు కాంగ్రెస్ పార్టీ మనోధైర్యాన్ని కల్పించే విధంగా చేసిందని అభిప్రాయపడ్డారు.గత ప్రభుత్వ హాయంలో ఒకే కుటుంబానికి ముఖ్యమైన శాఖలు కేటాయించి ప్రజాధనాన్ని దుర్వినియోగపరిచారని,ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అట్టడుగు వర్గాలను గుర్తించి దళిత బహుజన గిరిజన వర్గాలను గుర్తిస్తూ మొదటిసారి గెలిచిన అభ్యర్థులకు కూడా సముచితమైన స్థానం కల్పించి దేశానికి,రాష్ట్రానికి దిక్సూచిగా నిలిచారన్నారు.రాబోయే భవిష్యత్తులో గిరిజనులకు మంచి అవకాశాలు కల్పించే విధంగా కాంగ్రెస్ పార్టీ ఆలోచన విధానాలను రూపొందిస్తుందని అన్నారు.తెలంగాణ అసెంబ్లీ ఉప సభాపతి పదవి కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పలువురు కాంగ్రెస్ నాయకులు దాస రోజు రాజశేఖర్,కమటం వెంకన్నలు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మరిపెడ మండల పార్టీ అధ్యక్షుడు రఘువీరా రెడ్డి,డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరోజు రాజశేఖర్,మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## మూడపల్లిలో ఘనంగా
# పోచమ్మ బోనాల పండుగ

చందుర్తి జూన్ 8 ప్రభాతవార్త:

చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో( గోలి ) మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల పండుగ ఆదివారం ఘనంగా జరిగింది, ప్రతి సంవత్సరం వర్షాకాలానికి ముందు పోచమ్మకు బోనాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది, మున్నూరు కాపు గోలి సంఘం మహిళలు డప్పు చప్పుళ్లు, బైండ్ల వారి నృత్యాలతో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు, ఆదివారం సాయంత్రం నుండి రాత్రి వరకు ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ తల్లికి బోనాలను సమర్పించారు, ఈ కార్యక్రమంలో మహిళలతో పాటు కుల సంఘ సభ్యులు పాల్గొన్నార

## పరకాలలో మృగశిర సందడి

(పరకాల ప్రభాత వార్త)

మృగశిర కార్తె రోజు చేపలు తినడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్తె రోజు చేపలు తింటే ఆరోగ్యం బాగుంటుందని చాలా మందికి ఓ గట్టి నమ్మకం. దీనికి తోడు ఇదే రోజు చేప ప్రసాదం పంపిణీ చేస్తుండటంతో చేపలు తినడానికి అనేకమంది ఆసక్తి కనబరుస్తారు. అదివారం మృగశిర కార్తె కావడంతో పరకాల చేపల మార్కెట్ కొనుగోలుదారులతో కిటకిటలాడింది. ఉదయం నుంచే చేపల విక్రయాలు జోరందుకున్నాయి. శనివారం నుంచే చేపల అమ్మకాలు జరిగాయి. మామూలు రోజులలో జరిగే విక్రయాల కన్నా మృగశిర కార్తె రోజు చేపల అమ్మకాలు అధికంగా జరుగుతాయని వ్యాపారులు చెబుతున్నారు. పరకాల చేపల మార్కెట్‌లో సాధారణ రోజుల్లో దిగుమతి అయ్యే చేపల కన్నా మృగశిర కార్తె కావడంతో ఎక్కువ చేపల దిగుమతి అయ్యిందని వ్యాపారులు పేర్కొంటున్నారు. రవ్వలు, బొచ్చులు ప్రతిరోజు అమ్మే ధరల కన్నా 30 నుంచి 50 రూపాయలు అధిక ధరలతో



విక్రయాలు జరుపుకున్నారు. కిలో చేపలు 150 రూపాయల నుంచి 2000 రూపాయల వరకు విక్రయించారు. మృగశిర కార్తె సందర్భంగా కొర్రమీను 550 రూపాయలకు పైగానే విక్రయించారు. తెల్లవారుజాము నుంచే ప్రజలు ఆయా చెరువుల వద్దకు వెళ్లి చేపలు కొనుగోలు చేశారు. డిమాండ్‌ను బట్టి మత్స్యకారులు, వ్యాపారులు చేపలను ఎక్కువ ధరకు విక్రయించారు.

# ప్రమాదాలు జరుగుతున్నా పట్టింపేది

**ప్రమాదాలు జరుగుతున్నా పట్టింపేది**

**యేళ్ల తరబడిగా బాగుపడని రోడ్డు**

**బొద్దుగొండ వద్ద ఎన్‌హెచ్ దుస్థితి**



*గూడూరు, జూన్ 8, ప్రభాతవార్త*

కొన్ని కారణాల నేపథ్యంలో జాతీయ రహదారిపై ఒక చోట కొంతమేర రోడ్డు నిర్మాణ పనులు నిలిపివేసి సంవత్సరాలు గడుస్తున్నా దాని గురించి పట్టించుకోని తీరు తీవ్ర విమర్శలకు దారి తీస్తున్నది. మహబూబాబాద్-గూడూరు జాతీయ రహదారి నిర్మాణ సమయంలో మండలంలోని బొద్దుగొండ సబ్‌స్టేషన్ సమీపంలో కొంతమేర రోడ్డు నిర్మాణ పనులను ఆపేసారు. ఆ ప్రాంతంలో రోడ్డుకు అడ్డంగా హై టెన్షన్ విద్యుత్ లైన్ (ఓవర్ హెడ్ పవర్‌లైన్) ఉన్నందున సంబంధిత శాఖ అధికారుల నుండి అనుమతులు తీసుకోవాలన్న నెపంతో అక్కడ రోడ్డు నిర్మాణం వదిలేసారు. ఇది జరిగి దాదాపు ఐదు సంవత్సరాలు కావస్తుండగా పరిస్థితి ఇంకా ఎక్కడ వేసిన గొంగళి లాగే ఉంది. నిర్దేశిత దూరం మొత్తం (కంబాలపల్లి నుండి మంగళవారిపేట వరకు) రోడ్డు నిర్మాణం కూడా పూర్తి చేసిన కాంట్రాక్టర్లు బొద్దుగొండ దగ్గరి బిట్టును పూర్తి చేయడంలో జాప్యం చేస్తున్నారు. ఎన్‌హెచ్‌పై రోడ్డు సరిగా లేని ప్రాంతం వద్ద తరుచుగా పలు వాహన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నప్పటికీ పట్టింపులేని విధంగా వ్యవహరిస్తున్నారు. రెండు వైపులా రోడ్డు బాగానే ఉండడంతో వేగంగా వస్తున్న వాహనాలు ఈ బిట్టు వద్దకు రాగనే ఒక్కసారిగా పూర్తిగా వేగం తగ్గించాల్సి వస్తున్నది. పైగా రోడ్డంతా గుంతలమయం కావడంతో బస్సులు, భారీ వాహనాలు కుదుపులకు గురవుతున్నాయి. విపరీతంగా దుమ్ము కూడా లేస్తున్నది. ఈ రోడ్డు గురించి తెలిసినవారు కాకుండా కొత్తవారు ఈ మార్గంలో వస్తే ధ్వంసమై ఉన్న ఈ రోడ్డు వద్ద వారి వాహనాలు బోల్తా కొట్టాల్సిందే. ఇలా ఇప్పటి వరకు నాలుగైదు కార్లు, రెండు లారీలు రోడ్డు పక్కకు బోల్తా కొట్టిన సంఘటనలు ఉన్నాయి. పలు ద్విచక్రవాహనాలు కూడా పడిపోయిన సంఘటనలున్నాయని, ఈ సంఘటనల కారణంగా ఎందరో గాయాలపాలయ్యారని కూడా ఆ ప్రాంతవాసులు ఆరోపిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం ఈ రోడ్డు వద్ద ఓ లోడ్‌లారీ రోడ్డు కిందికి ఫల్టీ కొట్టింది. తృటిలో భారీ ప్రమాదం తప్పిపోయిందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేసారు. గత సంవత్సరం పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రచారం కొరకు సిఎం రేవంత్‌రెడ్డి మహబూబాబాద్ జిల్లాలో పర్యటించిన క్రమంలో బొద్దుగొండ వద్ద అస్తవ్యస్తంగా ఉన్న రోడ్డు బిట్టును తాత్కాలికంగా పునరుద్ధరించారు. ఆ తర్వాత కొద్దిరోజులకే ఆ రోడ్డు యదాతథస్థితికి చేరింది. హై ట్రాన్స్‌మిషన్ విద్యుత్‌లైన్ విశయంలో నెలకొని ఉన్న అభ్యంతరాలను అధిగమించే దిశగా ఇటు రోడ్డు కాంట్రాక్టర్, అటు ఎన్‌హెచ్ అధికారులు ఏమేరకు చర్యలు తీసుకుంటున్నారో తెలియదు కానీ ఈ రోడ్డు దుస్థితి వ్యవహారం మాత్రం ప్రజలను ఆగ్రహానికి గురిచేస్తున్నది. నూతనంగా నిర్మించిన ఎన్‌హెచ్‌పై ఈ విధంగా రోడ్డు అస్తవ్యస్తంగా ఉన్న చోట కనీసం హెచ్చరికల బోర్డులు కూడా ఏర్పాటు చేయలేని దుస్థితి నెలకొని ఉందని బొద్దుగొండ గ్రామానికి చెందిన అడ్వకేట్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేసారు. అనుమతులొచ్చాయి...ఇక పనులు పూర్తి చేయడమే...అంటూ మూడేళ్లుగా ఎన్‌హెచ్ అధికారులు చెప్పుకుంటూ వస్తున్నా రోడ్డు నిర్మాణ పనులకు మాత్రం మోక్షం రావడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఈ రోడ్డు దుస్థితిపై ధృష్టి సారించి శిథిల స్థితిలో ఉన్న రోడ్డు భాగాన్ని వెంటనే పూర్తి చేయించి వాహనదారులకు రక్షణ కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సమాజం మార్పులో జర్నలిస్టుల పాత్ర కీలకం

*బీబీనగర్, జూన్ 8 ప్రభాతవార్త:*

సమాజం మార్పులు జర్నలిస్టుల పాత్ర కీలకమని తెలంగాణ ప్రెస్ అకాడమిక్ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని మహాదేవపురం గ్రామంలో బ్రహ్మకుమారిస్ ఈశ్వరి విశ్వవిద్యాలయం మౌంట్ అబూ మీడియా విభాగం రాజయోగ విద్య పరిశోధన ఫౌండేషన్ విద్యా కమిషన్ సహాయంతో ఆదివారం జరిగిన జాతీయ మీడియా సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. జర్నలిస్టులు విశ్వసనీయతతో సమాజంలో మార్పు కోసం బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. ప్రపంచంలో ప్రతి పౌరుడు శాంతియుతంగా బ్రతకాలని శాంతి సమైక్యత విశ్వసనీయత మూడు భావాలు కలిగి ఉండాలని అన్నారు. జర్నలిస్టులు బాధ్యతలు విస్మరిస్తే సమాజం ఏ రకంగా ఉంటుందో ఆలోచించాలన్నారు. ప్రహల్గామ్ లో జరిగిన సంఘటన దేశాన్ని ఒక్కసారిగా భయబ్రాంతులకు గురిచేసిందన్నారు. ఆ తరువాత జరిగిన సైనిక చర్యలతో ప్రజలంతా ఏమి జరుగుతుందోనని భావనతో ఎదురుచూసినటువంటి పరిస్థితి నెలకొన్నదని అన్నారు. మన భారత ఉపఖండంలో జరుగుతున్న పరిణామం పాకిస్తాన్, ఇజ్రాయిల్, పాలస్తీనా ఆపైన వుక్రెయిన్, రష్యా యుద్ధాలతో దేశ పరిణామాలు మారిపోయాయి అని అన్నారు. సమాజం అభివృద్ధి జరగాలన్న మానసికంగా ఉల్లాసంగా ఉండాలన్న యుద్ధాలు జరగకూడదన్నారు. ఇవాళ యుద్ధం అంటే మనుషులు చేసినటువంటి పని కాదు అని సాంకేతిక శాస్త్ర సాంకేతిక యుగంలో రాత్రులు చేస్తున్నాయని అన్నారు. ప్రపంచ శాంతికి ప్రతి పౌరుడు కృషి చేయాలని అన్నారు. ఇతర దేశాలలో ఒకటి రెండు మతాలు ఉన్నాయని మనదేశంలో ఎన్నో మతాలు ఎన్నో కులాలు ఉప కులాలతో ప్రజలు విడిపోతున్నటువంటి పరిస్థితిని చూస్తే అందరికీ బాధ కలుగుతుందన్నారు. ఐక్యతతో ముందుకు వెళ్తే తప్ప సమాజం అభివృద్ధి జరగదని పాలకులు ఎవరైనా కూడా కొన్ని మార్పులు చేసుకోకపోతే ప్రజలలో అశాంతి రేకెత్తే అవకాశం ఉందన్నారు. మనిషి తలసరి ఆదాయం 20 వేలు కూడా దాటడం లేదని అన్నారు. మీడియా రంగంలో టెక్నాలజీలో మార్పులు చూస్తున్నామని అన్నారు. వాస్తవం వేరు సత్యం వేరుగా మారిపోయిందని సమాజంలో టెక్నాలజీలో మార్పులు చూస్తున్నామన్నారు. సోషల్ మీడియా బాధ్యతాయుతంగా లేదని ఏది నిజం ఏది అబద్దం అనేది తెలుసుకునే పరిస్థితుల్లో లేదన్నారు. క్లాసులు నిర్వహించుకుందామని తెలిపారు. ప్రియంకా కౌశల్, పిఆర్ఓ, గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ వేణుగోపాల్‌రెడ్డి, మాజీ వైస్ చాన్స్!లర్ కాకతీయ యూనివర్సిటీ విద్యావతి, బికె యోగిని, రాజయోగి సునిత దీదీ, రాజు దీదీ, సరళ బెన్, కోటిరెడ్డి, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## చిన్నారులను ఆశీర్వదించిన మేయం

*జూన్ 8, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్ మనవరాళ్లు చౌఇవ మరియు చౌమీరా చిన్నారుల నూతన పట్టు వస్త్రలంకరణ మహోత్సవం పిస్తా హౌజ్ లో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి, ఢీంబాయ్ టీవీ సీఈవో వేముల సదానందం, సీనియర్ జర్నలిస్ట్ చెరుకు వేణు ప్రసాద్ తదితరులు హాజరై ఆశీర్వదించారు. చిన్నారుల భవిష్యత్ బంగారు మయంగా వెలుగొందాలని వారు ఆకాంక్షి ంచారు. చిన్నారులు తల్లిదండ్రులు డాక్టర్ వైద్యం గౌతమ్ దంపతులకు వారు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రాణాపాయం నుండి బయటపడ్డ కుటుంబం

*గూడూరు, జూన్ 8, ప్రభాతవార్త*



వర్షం కారణంగా ఓ పెంకుటిల్లు కూలిపోగా అందులో నిద్రిస్తున్న కుటుంబ సభ్యులు తృటిలో ప్రాణాపాయం నుండి గాయాలతో బయటపడిన సంఘటన మండలంలోని మర్రిమిట్ట శివారు తోటదస్రుతండాలో శనివారం రాత్రి జరిగింది. వివరాలిలా ఉన్నాయి. తండాకు చెందిన పూజారి అపావత్ రవి కుటంబం నివాసముండే పెంకుటిల్లు శనివారం అర్ధరాత్రి సమయంలో ఒక్కసారిగా కుప్పకూలింది. అంతకు ముందే వర్షం కురిసి వెలిసిన కొద్ది నిమిషాల్లోనే ఈ సంఘటన జరగడంతో అందులో నిద్రిస్తున్న రవితో పాటు అతని కుటుంబ సభ్యులు మరో నలుగురు అధృష్టవశాత్తు పెద్ద ప్రమాదం నుండి బయటపడ్డారు. ఈ సంఘటనలో వారికి స్వల్ప గాయాలు కావడంతో గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్లు తండావాసులు తెలిపారు. ఇంట్లో ఉన్న బియ్యం బస్తాలు, బీరువా వారికి ప్రమాదం జరగకుండా కాపాడాయని, పైకప్పు వాటి మీద ఆనడంతో ఏర్పడిన సందు నుండి అందులో నిద్రిస్తున్న రవి కుటుంబ సభ్యులు బయటకొచ్చారని తండావాసులు తెలిపారు. అప్పటికే ఇల్లు కూలిన శబ్దానికి చుట్టుపక్కల ఇళ్లవారు లేచి రవి కుటుంబ సభ్యులను బయటికి తీయడంలో సాయపడ్డారని తెలిపారు.

# జిల్లాలో పూర్తయిన ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**





*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
రాష్ట్రంలో వ్యవసాయం మీద ఆధారపడి జీవించే రైతన్నలకి అండ దండగా ఉండాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం పని చేసిందని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయశాఖ మంత్రివర్యులు అలాగే జిల్లా ఇంచార్జి మంత్రివర్యుల ఆదేశాల మేరకు, రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ జారీ చేసిన సూచనల మేరకు జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫిగా ముగిసిందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ఇందులో భాగస్వామ్యం అయిన ప్రతీ ఒక్క అధికారిని కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. గత ఏప్రిల్ 1వ తేదీన జిల్లాల్లో సన్నరకం కి 107, దొడ్డురకం కి 193కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 300 కేంద్రాల ద్వారా 1,64,211.160 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసామని, 380కోట్ల రూపాయలు రైతులఖాతాలో జమ అయ్యాయన్నారు. జిల్లాలో కొనుగోలు ప్రక్రియ సాఫిగా సాగేందుకు తీసుకొన్న చర్యల గురించి కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ఇంచార్జులకు ముందస్తుగా ఏర్పాట్ల పైన తగిన శిక్షణ ఇచ్చామన్నారు. రైతులకు సరిపడా టార్పలిన్లు అందజేశామని, వడ్లు తూర్పారా పట్టేందుకు 120అధునాతన ఆటోమేటిక్ యంత్రాలను అందుబాటులో ఉంచామని, తగినన్ని గోనె సంచులు సరఫరా చేయడంతో పాటు, ధాన్యం రవాణా చేయుటకు సరిపడా లారీలు ఏర్పాటు చేశామని, జిల్లా స్థాయి అధికారులు నేరుగా కొనుగోలు కేంద్ర ఇంచార్జులతో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ, క్షేతస్థాయి పరిశీలన జరిగిందన్నారు. వాట్సప్ గ్రూపులో రోజువారీగా వాతావరణ సూచనలు చేస్తూ రైతులను అప్రమత్తం చేశామని, ఎక్కడ ఏ చిన్న సమస్య వచ్చినా సంబందిత మండల తహసిల్దార్ నుంచి మొదలుకుని జిల్లా స్థాయి అధికారులు కేంద్రాలు సందర్శించి ఆయా సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించేలా తగు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. ప్రతీరోజు పర్యవేక్షణలు, టెలీకాన్ఫరెన్స్, గూగుల్ మీట్ ద్వారా పలు సూచనలు చేశామని, సాంమిల్లుల వద్ద దిగుమతులను రోజువారి పర్యవేక్షణ చేపించడం జరిగిందన్నారు. గన్ని బ్యాగుల సరఫరా, ధాన్యం రవాణా, సాంకేతిక సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో ఎటువంటి సమస్యలు లేకుండా చూసుకున్నామన్నారు. ప్రతిరోజు కొన్ని కొనుగోలు కేంద్రాలు సందర్శించి అక్కడి సమస్యలను పరిష్కరిస్తూ వారికి తగిన సూచనలు ఇచ్చామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను తూ.చ తప్పకుండ అమలు చేస్తూ రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తూ గతంలో ఎన్నడూ లేనివిధంగా అత్యధిక స్థాయిలో ఈసీజన్‌లో కేంద్రాలకు వచ్చిన ప్రతీ గింజను కొన్నామని కలెక్టర్ తెలియజేసారు.

# మేడిగడ్డలో గల్లంతైన ఆరుగురు బాలుర మృతదేహాలు లభ్యం

**-6గంటల సుదీర్ఘ గాలింపు చర్యలతోనే మృతదేహాల వెలికితీత**

**-సహాయక చర్యలను పరిశీలించిన సబ్ కలెక్టర్, డిఎస్పీ, పోలీసు అధికారులు**



*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజ్‌లో శనివారం ఆరుగురు బాలురు గల్లంతైన విషయం విధితమే. కాగా రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ఎస్‌డిఆర్‌ఎఫ్ తెలంగాణ 5వ బెటాలియన్ చల్వాయి, ఎన్‌డిఆర్‌ఎఫ్, సింగరేణి రిస్క్యూ వారి నేతృత్వంలో 36మందితో ఆదివారం ఉదయం నుండే గాలింపు చర్యలు చేపట్టిన్లు తెలిపారు. మొదటి బాడీ ఉదయం 7గంటలకు లభ్యం అయినట్లు అదేవిధంగా చివరి బాడీ మధ్యాహ్నం 12:55కి రికవరీ చేసినట్లు తెలిపారు. అంబట్‌పల్లికి చెందిన తొగరి రక్షిత్(13), స్థంభంపల్లి(పిపి) గ్రామానికి చెందిన పసుల రాహుల్(19), అంబట్‌పల్లికి చెందిన కర్ణాల సాగర్(17), పట్టి మధుసూదన్(20), కొర్లకుంటకు చెందిన బెల్లంకొండ రాంచరణ్ అలియాస్ పండు(18), అంబట్‌పల్లికి చెందిన పట్టి శివ మనోజ్(16)ల మృతదేహాలు లభ్యం కాగా గుర్తించి వెలికి తీసినట్లు తెలిపారు. సుమారు ఆరు గంటల పాటు సుదీర్ఘ గాలింపు చర్యలు చేపడితేనే ఆరుగురు బాలుర మృతదేహాలను వెలికితీసినట్లు వారు వెల్లడించారు. కాగా గాలింపు చర్యలను ఎప్పటికప్పుడు కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, మహదేవపూర్, కాటారం సిఐలు రాంచందర్ రావు, నాగార్జునరావుతో పాటు స్థానిక ఎస్సై కె.పవన్‌కుమార్ మరియు ఇతర అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ఎప్పటికప్పుడూ సలహాలు, సూచనలు చేశారు. తద్వారా 36మంది సహాయక చర్యల్లో గాలింపులో భాగంగా గల్లంతైన ఆరుగురు బాలుర మృతదేహాలను వెలికితీసి అప్పగించారు. లభ్యమైన మృతదేహాల వద్ద బాధిత బాలుర కుటుంబీకులు, బంధువులు బోరున విలపించడంతో చుట్టుపక్కల వారు సైతం కన్నీరుమున్నీరున విలపించారు. బాలుర మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మహదేవపూర్ సామాజిక ఆసుపత్రికి తరలించారు.



# పహల్గాంపై పార్లమెంట్ సమావేశం నిర్వహించాలి

**-మావోయిస్టులతో చర్చలు జరపాలి**

**-సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య**



*నర్సంపేట, జూన్ 8, ప్రభాతవార్త*
భారత్ పాక్‌లకు వాణిజ్య ఒప్పందాలను రద్దు చేసుకుంటామని చెప్పి కాల్పుల విరమణకు ఒప్పించినట్టు అమెరికా అధ్యక్షులు ట్రంప్ చేసిన ప్రకటనలపై ప్రధాని మోడి వివరణ ఇవ్వాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. నర్సంపేట పట్టణంలోని గ్రీన్ రిసార్ట్‌లో సిపిఎం జిల్లా స్థాయి శిక్షణ తరగతులు మూడవ రోజు సిహెచ్ రంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. వారు మాట్లాడుతూ ట్రంప్ జోక్యంతో కాల్పుల విరమణ జరగడంపై దేశ ప్రజలు అవమానంగా భావిస్తున్నారన్నారు. ట్రంప్ వాఖ్యలను ప్రధాని మోడి ఖండించకపోవడం సందేహాలకు తావిస్తోందని తెలిపారు. పహల్గాంలో ఉగ్రవాదుల దాడి విషయంలో రాజకీయాలకతీతంగా అన్ని పార్టీలు ప్రజలు కేంద్ర ప్రభుత్వానికి ఆపరేషన్ సిందూర్ విషయంలో మద్దతు నిచ్చాయని గుర్తు చేశారు. పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడిపై కేంద్రం విదేశాల్లో ప్రచారం చేస్తున్నదని పార్లమెంట్‌కు మాత్రం చెప్పడం లేదని విమర్శించారు. ఈ సంఘటనపై ప్రధాని పార్లమెంట్ సమావేశం నిర్వహించి ఎంపీల అభిప్రాయాలు తెలుసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు, సింగారపు బాబు, కోరబోయిన కుమారస్వామి, భూక్య సమ్మయ్య, నమిండ్ల స్వామి, ఆరూరి కుమార్, హన్మకొండ శ్రీధర్, ఎండి బషీర్, బిళ్ల సాంబయ్య, వి.దుర్గయ్య, యార ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

*నర్సంపేట, జూన్ 8, ప్రభాతవార్త*



పట్టణంలోని 22వ డివిజనల్లో ఇందిరమ్మ ఇంటికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి భూమిపూజ చేసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రతి నిరుపేద కుటుంబానికి నిలువ నీడనిచ్చే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని నూతనంగా ఇల్లు నిర్మించుకుంటున్న మద్దెల రామవెంకటేశ్వర్లు దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పెండెం రామానంద్, మాజీ కౌన్సిలర్లు వేముల సాంబయ్యగౌడ్, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు, వేముల సారంగంగౌడ్, దండెం రతన్‌కుమార్, ఎన్‌ఎస్‌యుఐ ప్రెసిడెంట్ ఉత్తమ్‌కుమార్, వార్డు ఆఫీసర్ శ్రీకాంత్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తోకల శ్రీనివాస్, కాంగ్రెస్ వార్డు కమిటీ సభ్యులు తొగరు దేవేందర్, జీజుల కార్తిక్, ఎండి. వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# మెలకువలు పాటించి వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు

*నర్సంపేట, జూన్ 8, ప్రభాతవార్త*



మెలకువలను పాటించి వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ అన్నారు. ఆదివారం మండలంలోని ముక్దుంపురం గుర్రాలగండి రాజపల్లి, మహేశ్వరం, నాగుర్లపల్లి, రాజుపల్లి, లైన్‌తండా గ్రామంలో వికాసిత్ కృషి సంకల్ప యాత్ర, రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించారు. ముక్దుంపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, పాకాల చెరువు నీళ్లను త్వరగా విడుదల చేయుటకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసిందని, రైతులు వరి విత్తన సొంతంగా సిద్ధం చేసుకోవాలని, ఎఫ్‌పీవోస్, ఐకేపీ రైతు సమూహాలు రైతుల అవసరాల దృష్టిలో పెట్టుకొని వ్యాపారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త సౌమ్య, నిర్మల, రాజు, అరుణ, జ్యోతి, సంజనరెడ్డి, మండల వ్యవసాయ అధికారి కృష్ణకుమార్, ఫ్యాక్స్ చైర్మన్ నర్సంపేట బొబ్బల రమణరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్, శ్యామ్, వినయ్, అబిద్‌హుస్సేన్, రైతులు పాల్గొన్నారు.

# నూతన వదూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

*నర్సంపేట, జూన్ 8, ప్రభాతవార్త*



మండలంలోని దేవునితండా గ్రామానికి చెందిన బానోతు అనిల్-ఉషారాణి వేడుకల్లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని నూతన వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, నెక్కొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, లావుడ్య తిరుమల్, ఆవుల శ్రీనివాస్, బండి శివకుమార్, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్‌రెడ్డి, వరంగల్ జిల్లా ఎన్‌ఎస్‌యూఐ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్‌నాయక్, దేవునితండా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బానోతు వాగ్యనాయక్, శ్రీనుకుమార్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.